తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | గురువారం-04- డిసెంబర్ 2025 | సంపుటి : 3 | సంచిక : 187 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in

# ఆదిలాబాద్‌కు వరాల జల్లు




- ఎయిర్‌పోర్టు నిర్మించి..పరిశ్రమలు రప్పిస్తాం
- యూనివర్సిటీ ఏర్పాటుకు తక్షణ హామీ
- సిమెంట్ పరిశ్రమను తెరిపించి యువతకు ఉద్యోగాలు
- రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన
- ఆదిలాబాద్ పర్యటనలో సీఎం రేవంత్ వెల్లడి



**ఆదిలాబాద్,డిసెంబరు4(తెలంగాణ ముచ్చట్లు):**

ఆదిలాబాద్ జిల్లాకు సిఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు ప్రకటించారు. ఎయిర్ పోర్టు, యూనివర్సిటీ, తుమ్మడిహట్టి ద్వారా నీళ్లు తీసుకొచ్చే బాధ్యత తనలదని ప్రకటించారు. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఏడాదిలోపు ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభిస్తామని వ్యాఖ్యానించారు. వరంగల్‌తో పాటు ఆదిలాబాద్‌కు అన్ని రకాల వసతులతో కూడిన ఎయిర్‌పోర్టు ఉండాల్సిందేనని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఎయిర్‌పోర్టు వస్తే ఆదిలాబాద్‌కు పరిశ్రమలు వస్తాయని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఎర్రబస్సే కాదని.. ఆదిలాబాద్‌కు ఎయిర్ బస్సు కూడా తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. ఆదిలాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు. అనంతరం ప్రసంగించారు. ఆదిలాబాద్ అభివృద్ధి బాధ్యత నేనే తీసుకుంటానని చెప్పుకొచ్చారు. ఎర్రబస్సు రావడమే కష్టమనుకున్న ఆదిలాబాద్‌లో ఎయిర్ బస్‌ను దించి.. పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏడాది తిరిగేలోపు ఆదిలాబాద్‌లో విమానాశ్రయం నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్‌లో ముఖ్యమంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసిన అనంతరం స్థానిక ఇందిరా ప్రియదర్శిని మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. రెండేళ్ల క్రితం ఓటును ఆయుధంగా మార్చి నిరంకుశ ప్రభుత్వాన్ని సాగనంపారు. ప్రజలు తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుంటోంది. సంక్షేమం`అభివృద్ధి రెండుకళ్లుగా భావిస్తూ ముందుకెళ్తున్నాం. రెండేళ్లుగా ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నా. చిన్న వయసులోనే నాకు గొప్ప అవకాశం దక్కడం.. ప్రజల దీవెన, దేవుడి సంకల్పం. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రాజకీయాలకతీతంగా కృషి చేస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్లపాటు విపక్ష ఎమ్మెల్యేలను ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా అనుమతించలేదు. ఎమ్మెల్యేలను కూడా సచివాలయంలోకి రాకుండా అడ్డుకున్న ప్రభుత్వాన్ని గత పదేళ్లలో చూశాం. ఏ ఆశయంతో సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారో.. గత పదేళ్లలో అది నెరవేరలేదు. రాష్ట్ర అభివృద్ధికి తెలంగాణ రైజింగ్`2047 డాక్యుమెంటరీ రూపొందించాం.

మిగతా 2లో

# క్వాంటం సిటీగా హైదరాబాద్


- దేశంలోనే తొలిసారిగా "లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీ"
- స్టార్టప్స్, ఇన్నోవేషన్స్ కోసం ప్రత్యేకంగా "ఫండ్స్ ఆఫ్ ఫండ్స్"
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి




**హైదరాబాద్,డిసెంబర్ 4 (తెలంగాణ ముచ్చట్లు):**

''క్వాంటం సిటీ''గా హైదరాబాద్ ను తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ''క్వాంటం టెక్నాలజీ''లో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా మార్చేలా నిపుణులు, పరిశ్రమల భాగస్వామ్యంతో దేశంలోనే తొలిసారిగా ''లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీ''ని రూపొందించామన్నారు. గచ్చిబౌలిలోని ''ఐఐఐటీ హైదరాబాద్''లో ''నీతి ఆయోగ్ రోడ్ మ్యాప్ ఫర్ క్వాంటం %డ% తెలంగాణ క్వాంటం స్ట్రాటజీ''ని గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి ఆవిష్కరించారు.

మిగతా 2లో



# బాలు విగ్రహాన్ని అడ్డుకోవడం దారుణం

- రోశయ్య, బాలసుబ్రమణ్యం ఒకప్రాంతం వారు కాదు
- బిఆర్ఎస్ సెంటిమెంట్ రాజకీయాలు ఆపాలి
- రోశయ్య వర్ధంతి సభలో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

**హైదరాబాద్,డిసెంబర్ 4 (తెలంగాణ ముచ్చట్లు):**

తెలంగాణ సెంటిమెంట్‌తో భారత రాష్ట్ర సమితి రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తోందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి రోశయ్య, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఒక ప్రాంతానికి చెందిన వారు కాదనిమహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. నగరంలోని రవీంద్ర భారతిలో ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి సభలో మహేష్‌గౌడ్ పాల్గొని ప్రసంగించారు.

మిగతా 2లో

# సైబర్ నేరగాళ్ల షాక్ పోలీస్ కమిషనరేట్ వెబ్‌సైట్లు హ్యాక్

**హైదరాబాద్,డిసెంబర్ 3(తెలంగాణ ముచ్చట్లు):**

తెలంగాణ పోలీసులకు సైబర్ నేరగాళ్లు షాకిచ్చారు. ఇటీవలే హైకోర్టు వెబ్‌సైట్‌ను హ్యాక్ చేసిన సైబర్ క్రిమినల్స్.. తాజాగా రాచకొండ, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ వెబ్‌సైట్లను పనిచేయకుండా చేశారు. దీంతో గద పది రోజులుగా రెండు కమిషనరేట్ల వెబ్‌సైట్లు పూర్తిగా నిలిచిపోయాయి. వీటిలోకి మాల్‌వేర్ చొరబడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

2లో




# హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ భారీ భూ కుంభకోసం

- పారిశ్రామికవేత్తలకు భూములుకట్టబెట్టే కుట్రలు
- బిఆర్ఎస్ రాగానే ఈ పాలసీని రద్దు చేస్తాం
- ఎవరైనా పెట్టుబడి పెడితే నష్టపోక తప్పదు
- జీడిమెట్ల పారిశ్రామిక కారిడార్‌ను సందర్శించన కెటిఆర్






**హైదరాబాద్,డిసెంబర్ 4 (తెలంగాణ ముచ్చట్లు):**

హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5 లక్షల కోట్ల భారీ భూమి కుంభకోణానికి పాల్పడుతున్నది బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ఆరోపించారు. ఒకప్పుడు ప్రభుత్వాలు ప్రజలు పరిశ్రమల కోసం, ఉద్యోగ ఉపాధి కల్పన కోసం ఇచ్చిన భూములను ఇప్పుడు ప్రవేట్ వ్యక్తులకు రేవంత్ సర్కార్ ధారాదత్తం చేస్తున్నదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే ఈ పాలసీది రద్దు చేస్తామని, అవసరమైతే దీనికోసం ఒక చట్టాన్ని తీసుకువస్తామని వెల్లడిరచారు. రేవంత్ రెడ్డి భూ కుంభకోణంలో భాగస్వాములు కావద్దని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అత్యాశకు వెళ్లి ప్రభుత్వానికి డబ్బులు కడితే అటు పారిశ్రామిక భూములతో పాటు డబ్బులు కూడా పోతాయనే విషయాన్నిగుర్తుంచుకోవాలన్నారు.

మిగతా 8లో

# పర్యాటక కేంద్రంగా ఉమ్మడి జిల్లా అభివృద్ధి

- తద్వారా స్థానికుకలు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు
- ప్రజల కష్టాలు తెలిసన వ్యక్తి సిఎం రేవంత్
- ఆదిలాబాద్ పర్యనటనలో మంత్రి జూపల్లి కృష్ణారావు

**ఆదిలాబాద్,డిసెంబరు4 (తెలంగాణ ముచ్చట్లు):**

మినీ కాశ్మీర్ గా పేరొందిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. తద్వారా స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తానని హామీనిచ్చారు.

మిగతా 2లో





# 10న ఢిల్లీలో ఉపాధ్యాయ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం

**హైదరాబాద్ (తెలంగాణ ముచ్చట్లు):**

సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్షను తప్పనిసరి చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో సీనియర్ ఉపాధ్యాయుల ఉద్యోగాల రక్షణ మరియు విద్యా రంగంలో సంక్షోభం నివారణకు కేంద్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి తగిన ఐక్య కార్యాచరణను రూపొందించుకోవటానికి ఈ నెల 10న న్యూఢల్లీరైల్వే స్టేషన్ సమీపంలోని సూర్జిత్ భవన్ నందు జాతీయ స్థాయి ఉపాధ్యాయ సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్టీఎఫ్ఐ) అధ్యక్ష, ప్రధాన

మిగతా 2లో

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ఆదిలాబాద్‌కు వరాల జల్లు

(మొదటి పేజీ తరువాయి)



పెట్టుబడులు సాధించే లక్ష్యంతో ఈనెల 8, 9న గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నాం అని అన్నారు.
పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంద్రవెల్లి స్ఫూర్తిగానే గత ప్రభుత్వంపై నేను పోరాటం ప్రారంభించానని అన్నారు. అధికారంలోకి రాగానే ఇంద్రవెల్లి అమరుల స్థూపం పర్యాటకంగా అభివృద్ధి చేసే దస్త్రంపై సంతకం పెట్టాను. ఆదిలాబాద్‌కు సాగునీరు అందేలా ప్రాణహిత`చేవెళ్ల ప్రాజెక్టును వైఎస్ఆర్ చేపట్టారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రాణహిత`చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు. మూడేళ్లకే కాళేశ్వరం కూలింది. ప్రజల సొమ్ము దోచుకుని అక్రమ సొమ్ము కోసం ఇవాళ ఆ కుటుంబంలో గొడవలు పడుతున్నారు. అంబేద్కర్ ప్రాణహిత`చేవెళ్ల ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి వద్దే నిర్మించి ఆదిలాబాద్‌కు నీరు ఇస్తాం. ఎన్నికల
ఉత్సవం పూర్తి కాగానే మరో 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తి చేస్తాం అని సీఎం హామీ ఇచ్చారు.తమ్మిడిహట్టి దగ్గర ప్రాణహిత`చేవెళ్ల ప్రాజెక్టు కట్టితీరుతామని స్పష్టం చేశారు. ప్రాణహిత`చేవెళ్ల ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి తానే వస్తానని తెలిపారు. ఈ ప్రాంతంలో అపారమైన సున్నపు గనులు ఉన్నాయని వివరించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇంద్రవెల్లిని పర్యాటక కేంద్రంగా మారుస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే ఆదిలాబాద్‌కు మళ్లీ వస్తానని.... రోజంతా సమస్యలపై సమీక్షిస్తానని తెలిపారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్, కమ్యూనికేషన్‌లో ఆదిలాబాద్ అభివృద్ధి చెందుతోందని వివరించారు. ఆదిలాబాద్‌లో తప్పకుండా యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. వర్సిటీ ఎక్కడ కట్టాలో స్థానిక నేతలంతా కలిసి ఒక నిర్ణయానికి రావాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇంద్రవెల్లిలో యూనివర్సిటీ కడితే బాగుంటుందని తన భావన అని తెలిపారు. అనుమతి మాత్రమే తనదని.. ఎక్కడ కట్టాలో నిర్ణయం మీదేనని చెప్పుకొచ్చారు. ఏడాదిలో 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. రాబోయే రోజుల్లో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. మన యువత ఐఏఎస్, ఐపీఎస్‌లు అయినప్పుడే తనకు సంతోషమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బాగా చదువుకుని తెలంగాణ ఖ్యాతిని దశదిశలా చాటాలన్నారు. సర్పంచ్‌లను చూసి ఎన్నుకోవాలని, పనిచేసే వారికే అవకాశం ఇవ్వాలన్నారు. రాష్ట్ర మంత్రులు వివేక్ వెంకటస్వామి, జూపల్లి కృష్ణారావు, తదితరులు సభలో పాల్గొన్నారు.








# క్వాంటం సిటీగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)


ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అప్పట్లో విద్యుత్, ఇంటర్నెట్ లాంటి ఆవిష్కరణలు ప్రపంచం రూపురేఖలు మార్చాయన్నారు. అదే తరహాలో రాబోయే రోజుల్లో క్వాంటం టెక్నాలజీ కూడా అనేక మార్పులకు శ్రీకారం చుట్టబోతుందన్నారు. ఏఐ, క్వాంటం టెక్నాలజీ తదితర కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా మార్చేలా పకడ్బందీ ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ''లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీ''లో భాగంగా రీసెర్చ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సైబర్ సెక్యూరిటీ, లైఫ్ సైన్సెస్ యాక్సిలరేషన్, టాలెంట్ పైప్‌లైన్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. క్వాంటం సెన్సింగ్, సెక్యూరిటీ, కమ్యూనికేషన్, క్వాంటం కంప్యూటింగ్ లో ఆర్అండ్ డీ, ఇన్నోవేషన్స్ ను ప్రోత్సహించేలా రూపొందించిన ఈ పాలసీ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. ఇది కేవలం తమ ప్రభుత్వం రూపొందించిన ఒక పాలసీ మాత్రమే కాదని, క్వాంటం టెక్నాలజీలో దేశానికి దిశా నిర్దేశం చేసే ''డైరెక్షన్'' అని అన్నారు. ఈ టెక్నాలజీ లో దేశానికి ఒక బెంచ్ మార్క్ సెట్ చేసేలా ప్రత్యేకంగా ''సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్''కు కూడా శ్రీకారం చుట్టామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి స్టార్టప్స్, కొత్త ఆలోచనలకు భరోసానిచ్చేలా ''ఫండ్స్ ఆఫ్ ఫండ్స్''ను ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. ''ఇండస్ట్రీ డే'' పేరిట ప్రతి వారంలో ఒకరోజు అధికారులు, ప్రతి నెలలో ఒక రోజు సంబంధిత మంత్రి పారిశ్రామికవేత్తలతో ప్రత్యేకంగా సమావేశమవుతారన్నారు. పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లు, పరిష్కార మార్గాలు, రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం అనుసరించాల్సిన వ్యూహాలపై సలహాలు, సూచనలు స్వీకరిస్తారన్నారు. కార్యక్రమంలో నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం, మెంబర్ డా. వీకే సారస్వత్, దేబ్ జానీ ఘోష్, స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 10న ఢిల్లీలో ఉపాధ్యాయ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం

(మొదటి పేజీ తరువాయి)



కార్యదర్శులు సి ఎన్ భార్తి, చావ రవి ఒక ప్రకటనలో తెలిపారు.ఉద్యోగ విరమణకు 5 సంవత్సరాల పైబడిన సర్వీసు ఉన్న ఉపాధ్యాయులందరూ రెండేళ్ళలో టెట్ ఉత్తీర్ణులు కావాలని లేదా ఉద్యోగాలనుండి తొలగించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కారణంగా దేశవ్యాప్తంగా 25 లక్షల మంది ఉపాధ్యాయుల ఉద్యోగాలకు ముప్పు ఏర్పడిరదని, ఇంత పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులను తొలగిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతతో విద్యారంగంలో తీవ్రమైన సంక్షోభం ఏర్పడుతుందని సిఎన్ భార్తి, చావ రవి ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చి రెండు నెలలు గడిచింది. దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు పెద్దఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. పలువురు ఎంపిలు పార్లమెంటులో ప్రస్తావించినా కేంద్ర ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం విచారకరమన్నారు. ఈ నేపథ్యంలో జాతీయ స్థాయిలో పనిచేస్తున్న అన్ని ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో టెట్ సమస్యపై చర్చించి ఏకాభిప్రాయం ద్వారా తదుపరి కార్యాచరణను రూపొందించే దిశగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని, అన్ని ఉపాధ్యాయ సంఘాల జాతీయ స్థాయి ప్రతినిధులు సమావేశానికి హాజరై తమ అభిప్రాయాలను తెలియజేసి, కార్యాచరణలో భాగస్వాములు కావాలని ఎస్టీఎఫ్ఐ నాయకులు కోరారు.



# బాలు విగ్రహాన్ని అడ్డుకోవడం దారుణం

(మొదటి పేజీ తరువాయి)

బాలసుబ్రహ్మణ్యం విగ్రహం రవీంద్ర భారతిలో పెడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. సెంటిమెంట్ రగల్చి బీఆర్ఎస్ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. దేవుళ్ల విషయంలో సీఎం ఒక సామెతగా చెప్పారని.. దాన్ని రాజకీయం చేయడం తగదన్నారు. బీఆర్ఎస్ కోసమే కిషన్ రెడ్డి పని చేస్తున్నారని ఆరోపించారు. హిల్ట్ పాలసీ ద్వారా హైదరాబాద్‌లో సామాన్యులకు భూముల ధరలు అందుబాటులో వస్తాయని మహేష్‌గౌడ్ వెల్లడిరచారు. కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్ మారుతుందని తెలిపారు. అవినీతికి అలవాటు పడ్డ కేసీఆర్ కుటుంబం.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసినా అవినీతి అని ఆరోపణలు చేయడం అలవాటుగా మారిందని టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ విమర్శించారు.
కాగా.. ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి సభను రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ దయానంద్, కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్, జగ్గారెడ్డి, వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల్ శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి నేతలు నివాళులర్పించారు. రోశయ్య వర్ధంతి సందర్భంగా వి.హనుమంతరావును రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ సత్కరించింది. అలాగే రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన పేద విద్యార్థులకు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ స్కాలర్ షిప్‌లు అందజేశారు.

# పర్యాటక కేంద్రంగా ఉమ్మడి జిల్లా అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)



పేదలు కష్టాలు తెలిసిన వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారు. గతంలో పాలించిన కేసీఆర్ పుణ్యమా అని ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా తయారైందన్నారు. రూ. 8 లక్షల కోట్ల రూపాయల అప్పుల చేస్తే.. దానికి ప్రతీ నెల ప్రజా ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తుంది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇచ్చిన మాటకు కట్టుబడి ఈ రెండేళ్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు.. ఇవాళ ఆదిలాబాద్ లో రూ. 260.45 కోట్లతో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఆదిలాబాద్ లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కు పునాదిరాయి వేసుకున్నాం అని జూపల్లి వివరించారు. ఆదిలాబాద్ లో ఏయిర్ పోర్టు ఏర్పాటుకు 700 ఎకరాల భూసేకరణ కోసం సీయం ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకాకుండా 61 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం. రానున్న రోజుల్లో మరో 40 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తాం. చనాక`కొరాట బ్యారేజ్ నిర్మాణాన్ని పూర్తి చేయడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. పదేండ్లలో ఒక ఎకరానికి కూడా సాగునీరు ఇవ్వలేకపోయింది. చనాక`కొరాట బ్యారేజ్ పెండిరగ్ పనులను పూర్తి చేసి ప్రారంభిస్తామని హామీనిచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు పంటనష్టం ఇవ్వలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి రూ.10 వేల పంటనష్టం ఇస్తుంది. మిగిలిన రైతులకు నివేదిక ఆధారంగా పంటనష్టం చెల్లిస్తాం. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏం చేయోచ్చో.. రెండేళ్లలో చేసి చూపించాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు, సబ్సిడీ గ్యాస్ ? నూతన రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు రూ.21 వేల కోట్లకు పైగా రుణమాఫీ, సన్నాలకు రూ. 500 బోనస్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. బలమైన ఆర్థిక రాష్ట్రంగా నిలదొక్కుకోవడానికి, ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట, సంక్షేమ పథకాలను అమలు చేయడానికి తెలంగాణ రైజింగ్ ? 2047 విజన్ డాక్యుమెంట్ ను ప్రభుత్వం రూపొందించిందన్నారు. ఆర్థిక వ్యవస్థతో పాటు ప్రపంచ స్థాయిలో రాష్ట్రం అగ్రగామిగా ఉండేందుకు లక్ష్యాలను నిర్దేశిరచనున్నాం. క్రీడలు, పర్యాటకం, వాణిజ్యం, పరిశ్రమలు, ప్రకృతి వ్యవసాయం ఇవన్నీ కూడా రాష్ట్ర పాలసీలో భాగంగా ముందుకెళ్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

# సైబర్ నేరగాళ్ల షాక్ పోలీస్ కమిషనరేట్ వెబ్‌సైట్లు హ్యాక్

(మొదటి పేజీ తరువాయి)




వెబ్‌సైట్లను క్లిక్ చేస్తే అధికారిక సమాచారానికి బదులుగా గేమింగ్ సైట్లకు రీడైరెక్ట్ అవుతున్నట్లు గుర్తించారు. దీంతో సర్వర్లను డౌన్ చేసి వాటిని నిర్వహిస్తున్న ఎన్ఐసీకి సమాచారం అందించారు. సమస్యను పరిష్కరించేందుకు రెండు కమిషనరేట్లలోని ఐటీ బృందాలు యత్నిస్తున్నాయి. వెబ్‌సైట్ల పునరుద్ధరణకు ఎన్ఐసీ పర్యవేక్షణలో ప్రతినిధులు పనిచేస్తున్నారు. రెండు కమిషనరేట్ల పోలీస్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేస్తున్నారు. మళ్లీ హ్యాకింగ్ కాకుండా అధునాతన ఫైర్‌వాల్స్ ఆడిట్ చేస్తున్నారు. ఆడిహ్యాకింగ్‌కు కారణమైన ముఠాలను గుర్తించేందుకు సైబర్ క్రైమ్ పోలీసులతో సమన్వయం చేస్తూ సర్వర్‌ల భద్రతను బలోపేతం చేసే పనిలో నిమగ్నమయ్యారు. కాగా, ఇదే తరహాలో పలు ప్రభుత్వ శాఖల వెబ్‌సైట్లు కూడా హ్యాక్ అయినట్లు సమాచారం. ఇప్పటికే డార్క్ వెబ్‌లో 22 వెబ్‌సైట్లకు సంబంధించిన సమాచారం అందుబాటులో ఉందని సైబర్ నిపులు చెబుతున్నారు.

# కోతుల సమస్యతో రైతుల పరేషన్

- జాతీయ సమస్యగా గుర్తించి చర్యలు తీసుకోవాలి
- లోక్‌సభలో ప్రస్తావించిన బిజెపి ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**న్యూఢిల్లీడిసెంబర్ 3(తెలంగాణ ముచ్చట్లు):**

కోతుల బెడదతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని బీజేపీ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పెద్దమొత్తంలో వానరాలు పంటలను పాడు చేస్తున్నాయని చెప్పుకొచ్చారు. ఈ సమస్యను నివారించేందుకు జాతీయ స్థాయిలో కార్యక్రమం చేపట్టాలని సూచించారు. కోతుల సమస్యపై గురువారం లోక్‌సభ జీరో అవర్‌లో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడారు.ఈ సమస్య తమ శాఖ కిందకు రాదని కొన్ని ప్రభుత్వ శాఖలు తప్పించుకుంటున్నాయని..వానరాల సమస్య ఏ శాఖ కిందకు వస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. కోతుల సమస్య చిన్న విషయంలాగా అనిపిస్తోందని.. కానీ అందరూ ఈ సమస్య గురించి తెలుసుకుని నవ్వుతారని పేర్కొన్నారు. తెలంగాణతో పాటు దేశంలోని చాలా రాష్ట్రాల్లో కోతుల సమస్య ఉందని గుర్తుచేశారు. విషయంలో నోడల్ ఏజెన్సీ అవసరమని చెప్పారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కోతుల సమస్యను ప్రజలు ప్రస్తావిస్తున్నారని గుర్తు చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో కూడా ఈ సమస్య ఒక ఎజెండాగా మారిందని పేర్కొన్నారు. వానరాల సమస్యను పరిష్కరిస్తే సర్పంచ్‌గా గెలిపిస్తామని ప్రజలు అంటున్నారని.. దేశ రాజధాని ఢల్లీలో కూడా ఈ సమస్య తీవ్రంగా ఉందని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు.





# నోటి ద్వార థైరాయిడ్ శస్త్రచికిత్స చేసిన లైఫ్ లైన్ తులసి హాస్పిటల్ వైద్యులు

**హైదరాబాద్, డిసెంబర్ 04 (తెలంగాణ ముచ్చట్లు):** హైదరాబాద్‌లోని ఈ.సి.ఐ.ఎల్ లైఫ్ లైన్ తులసి హాస్పిటల్ వైద్యులు మరో అరుదైన, అత్యాధునిక శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి వైద్యరంగంలో తమ నైపుణ్యాన్ని మరోసారి రుజువు చేసుకున్నారు. నోటిద్వారా బయట ఎలాంటి కట్‌లు లేకుండా థైరాయిడ్ గ్రంధిని తొలగించే టోట్వా (ట్రాన్స్ ఓరల్ ఎండోస్కోపిక్ థైరాయిడ్ వెస్టిబ్యులర్ యాక్సెస్) పద్ధతిలో ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు.థైరాయిడ్ సమస్యలతో బాధపడుతున్న 60 ఏళ్ల రోగి ఆసుపత్రిని ఆశ్రయించగా, పూర్తి స్థాయి రక్తపరీక్షలు, స్కానింగ్, అల్ట్రాసౌండ్, ఎండోస్కోపీ మరియు ఇతర అవసరమైన పరీక్షలు నిర్వహించిన అనంతరం శస్త్రచికిత్స అవసరమని వైద్యులునిర్ధారించారు. రోగి ఆరోగ్య స్థితి, థైరాయిడ్ గ్రంధి పరిమాణం, మరియు టెక్నిక్‌కు అనుకూలతను పరిశీలించిన తరువాత అత్యంత నైపుణ్యం అవసరమయ్యే టోట్వా పద్ధతినే ఎంచుకున్నారు.ఈ విధానం ప్రత్యేకత ఏమిటంటే బయట ఎలాంటి కట్లు ఉండవు, మెడపై మచ్చలు కనిపించవు, రికవరీ వేగంగా జరుగుతుంది, ఇన్‌ఫెక్షన్ ప్రమాదం తక్కువ, సర్జరీ తర్వాత నొప్పి చాలా తక్కువ,వైద్యుల సమిష్టి కృషితో శస్త్రచికిత్స విజయవంతమైంది. ముఖ్యంగా నోటి లోపల మూడు చిన్న పాయింట్ల ద్వారా ఎండోస్కోప్‌ను ప్రవేశపెట్టి థైరాయిడ్ గ్రంధిని సురక్షితంగా తొలగించడం ఈ ఆపరేషన్ క్లిష్టత. అయితే లైఫ్ లైన్ తులసి హాస్పిటల్ వైద్యులు అద్భుత నైపుణ్యంతో శస్త్రచికిత్సను పూర్తిచేశారు.ఆపరేషన్ అనంతరం రోగి కేవలం 24 గంటల్లోనే లేచి నడవడం ప్రారంభించడం వైద్య బృందానికి ఆనందాన్ని కలిగించింది. ప్రస్తుతం రోగి ఆరోగ్యంగా ఉన్నట్లు ఆసుపత్రి వివరించింది.ఈ సందర్భంగా లైఫ్ లైన్ తులసి హాస్పిటల్ చైర్మన్ & చీఫ్ సర్జన్ డా. జె.ఎస్. రాజ్ కుమార్ మాట్లాడుతూ టోట్వా వంటి అత్యాధునిక శస్త్రచికిత్సా పద్ధతులను హైదరాబాద్ ప్రాంతంలో అందించడం మాకు గర్వకారణం. నోటిద్వారా సర్జరీ చేయడం వల్ల రోగులకు బయట మచ్చలు కనిపించవు. త్వరగానే రోజువారీ జీవనానికి చేరుకోవచ్చు. ఇది మా వైద్యబృందం సమిష్టి కృషి ఫలితం" అని అన్నారు.ఈ శస్త్రచికిత్సలో డా. రాజ్ కుమార్‌తో కలిసి డా. కల్నల్ కె.ఆర్. రావు, డా. కరుణాకర్, డా. ప్రఫుల్, డా. భార్గవ పాల్గొన్నారు.అత్యాధుని క ఆపరేషన్ థియేటర్‌లు, ఇటీవలి సాంకేతిక పద్ధతులు,అనుభవజ్ఞులైన వైద్యుల బృందం లైఫ్ లైన్ తులసి హాస్పిటల్ ను హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ సెంటర్‌గా నిలబెట్టాయి. రోగులకు నైపుణ్యంతో కూడిన, విశ్వసనీయ వైద్య సేవలను అందించడంలో లైఫ్ లైన్ తులసి హాస్పిటల్ నిరంతరం ముందంజలో ఉందని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# సేవ: అత్యున్నత ఆరాధన

## స్వచ్ఛంద కృషే నిజమైన దానం



**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 4, తెలంగాణ ముచ్చట్లు;** మానవుడిగా మన ఉనికికి, విశ్వాసానికి మూలస్తంభం – తోటి మానవుడికి సేవ చేయడం. ఇది కేవలం ఒక సామాజిక బాధ్యత కాదు, ప్రతి విశ్వాసి ఆచరించాల్సిన అత్యున్నత ఆరాధన (ఇబాదా). సంక్షోభ భరిత ప్రపంచంలో, మన సమాజాలకు అత్యవసరంగా కావలసింది ఆర్థిక విరాళాలు (డొనేషన్స్) మాత్రమే కాదు; నిస్వార్థ సేవ, మానవీయ స్పర్శ, నిబద్ధతతో కూడిన ప్రయత్నం.

**ఇస్లామీయ పునాది**

మనం అల్లాహ్ 'ఖిలాఫా' (ప్రతినిధులు)గా ఈ భూమిపై సామరస్యాన్ని, శాంతిని పెంపొందించడానికి నియమించబడ్డాము. ఈ ధర్మకర్తవ్యమే మన సాధారణ పనులను సైతం పవిత్ర ఆరాధనగా మారుస్తుంది. దివ్య ఖురాన్ మన జాతికి ఒక మహోన్నత లక్ష్యాన్ని నిర్దేశించింది: "మీరు మానవజాతి కొరకు సృష్టించబడిన ఉత్తమ జాతి. మీరు మంచిని ఆదేశిస్తారు చెడును నిరోధిస్తారు..." (3: 110). ఈ ఆదేశం మనల్ని కేవలం విశ్వాసులుగానే కాక, న్యాయం కోసం నిలబడే కార్యకర్తలుగా, సమాజ హితాన్ని కాంక్షించే పౌరులుగా తీర్చిదిద్దుతుంది.

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) బోధనలు ఈ సేవా స్ఫూర్తికి ప్రాణం పోశాయి: "మీలో ఉత్తములు ఎవరంటే; ఇతరులకు ప్రయోజనాలను చేకూర్చేవారే." అంతేకాదు, ఒక హదీసులో, "నా ముస్లిం సోదరుడి అవసరంలో నేను అతనితో నడవడం, ఒక నెలపాటు మసీదులో ఏకాంతంగా ఆరాధన చేసుకోవడం కంటే ప్రియమైనది" అని నొక్కి చెప్పబడింది. ఇది స్వచ్ఛంద సేవ యొక్క పవిత్రతను, సమాజానికి సేవ చేయడంలో ఉన్న అత్యున్నత ఆధ్యాత్మిక స్థానాన్ని నిస్సందేహంగా తెలియజేస్తుంది.

ప్రయత్నపు సదఖా: ప్రత్యక్ష ప్రభావం

సాధారణంగా దానధర్మం అనగానే డబ్బు గుర్తుకొస్తుంది. కానీ స్వచ్ఛంద సేవ (వాలంటీరింగ్) అనేది డబ్బు కంటే ఎంతో ఉన్నతమైన, శక్తివంతమైన దానధర్మం. ఆర్థిక విరాళాలు సంస్థలకు వెన్నెముక కావచ్చు, కానీ స్వచ్ఛంద సేవకుల సమయం , నైపుణ్యాల అంకితభావం వాటికి భర్తీ చేయలేని, ఆర్థికేతర విలువను అందిస్తుంది.

- మానవీయ స్పర్శ ; స్వచ్ఛంద సేవకులు లబ్ధిదారులతో నేరుగా కలిసి పనిచేస్తారు. ఒక వైద్యుడు ఉచితంగా వైద్యం అందించినప్పుడు, అది కేవలం చికిత్సగా మిగలదు; అది సానుభూతితో కూడిన సహాయం. ఇది పరోక్షంగా పంపే డబ్బు కంటే తక్షణ ఉపశమనాన్ని, గౌరవాన్ని మరియు కరుణను అందిస్తుంది.
- నైపుణ్యాల భాగస్వామ్యం : తమ వృత్తిపరమైన నైపుణ్యాలను (అకౌంటెన్సీ, బోధన, సాంకేతికత) స్వచ్ఛందంగా అందించడం ద్వారా, కార్యకర్తలు కేవలం తాత్కాలిక సహాయం కాకుండా, జ్ఞానంతో సమాజాన్ని సాధికారత వైపు నడిపిస్తారు. ఇది దీర్ఘకాలిక సామాజిక మార్పుకు మార్గం సుగమం చేస్తుంది.

**దయార్ద్ర హృదయ స్పందన: ఓసియోలా మెక్‌కార్టీ**

నిస్వార్థ దయ, ఉదారత అనే పదాలు తలచుకోగానే, వృద్ధ ఆఫ్రికన్ అమెరికన్ మహిళ ఓసియోలా మెక్‌కార్టీ కథ మన మనస్సును కదిలిస్తుంది. డెబ్బై ఏళ్లుగా కేవలం ఇస్త్రీ, బట్టలు ఉతికే పనితోనే జీవితం వెళ్లదీసిన ఆమె, నిరాడంబరంగా జీవించింది. పేదరాలిగా కనిపించినా, ఆమె కష్టపడి సంపాదించిన ప్రతి పైసాను దాచుకుని, తన జీవితకాల పొదుపు అయిన $150,000ను, తాను పొందలేని విద్యను ఆఫ్రికన్ అమెరికన్ విద్యార్థులకు అందించేందుకు స్కాలర్‌షిప్‌ల రూపంలో విశ్వవిద్యాలయానికి విరాళంగా ఇచ్చింది.

ఆమె మాటల్లోనే చెప్పాలంటే: "నేను ప్రతిదీ చేయలేను, కానీ ఎవరికైనా సహాయం చేయడానికి నేను ఏదైనా చేయగలను. నేను ఏమి చేయగలను, అది నేను చేస్తాను." ఈ వాక్యం మనందరి హృదయాల్లో ప్రతిధ్వనించాలి. గొప్పగా ఇవ్వలేకపోవచ్చు, కానీ మన సమయాన్ని, శ్రమను, నైపుణ్యాలను నిస్సందేహంగా దానం చేయగలం. ఒకరి జీవిత పొదుపును ఇవ్వడం అసాధ్యం కావచ్చు, కానీ మన హృదయపూర్వక అంకితభావం ఇవ్వడం సుసాధ్యం.

**వ్యవస్థీకృత నిర్వహణ: నిర్మాణ సంక్షోభాన్ని అధిగమించడం**

మన గొప్ప ఆధ్యాత్మిక వారసత్వం ఉన్నప్పటికీ, నేటి స్వచ్ఛంద సేవ వ్యవస్థ తరచుగా ఒక నిర్మాణ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. వాలంటీర్ కృషిని యాదృచ్ఛికంగా పరిగణించడం వలన, నిస్సత్తువ వంటి సమస్యలు తలెత్తుతున్నాయి.

ఈ పరిస్థితికి ప్రతిస్పందనగా, ఇస్లామిక్ వాలంటీర్ నిర్వహణ ఒక వృత్తిగా ఉద్భవించాలి. వాలంటీర్ నిర్వాహకులు నాయకత్వం, వ్యూహాత్మక ఆలోచన మరియు తాదాత్మ్యం యొక్క ప్రత్యేక సమ్మేళనాన్ని కలిగి ఉండాలి.

**ఈ నిర్వాహకులు:**

1. వాలంటీర్ల ప్రయత్నం వృథా కాకుండా, తెలివిగా మార్గనిర్దేశం చేయబడి, ఫలితాలు లెక్కించబడేలా చూస్తారు.
2. స్థానిక సంస్థలతో సహకరించడం ద్వారా, సహాయం యొక్క పునరావృతం నివారించబడి, వనరులు అత్యంత సమర్థవంతంగా వినియోగించబడేలా చూస్తారు.

సమయాన్ని వృథా చేయకుండా అల్లాహ్ ప్రీతి కోసం, మానవాళి ప్రయోజనం కోసం మన పరిమిత ఖాళీ సమయాన్ని ఉపయోగించుకోవాలి. " మీలో మంచి వైపునకు పిలిచేవారూ, మేలు చెయ్యండి అని ఆజ్ఞాపించేవారూ, చెడు నుండి వారించేవారూ కొందరు తప్పకుండా ఉండాలి. ఈ పనిని చేసేవారే సాఫల్యం పొందుతారు." (ఖురాన్ 3: 104). ఈ విజయాన్ని మనం కేవలం ప్రార్థనలతోనే కాక, వ్యవస్థీకృత సామాజిక సేవ ద్వారా సాధించాలి.

**పిలుపుకు ప్రతిస్పందన: ఎవరు, ఎప్పుడు?**

సమాజం నిరుద్యోగం, పేదరికం వంటి సవాళ్లతో సతమతమవుతున్న ఈ తరుణంలో, నిష్క్రియత్వానికి తావులేదు. "వేరొకరు చేస్తారు," "నా సహాయం అవసరం లేదు" అనే ఆలోచనలను విడనాడాలి.

**"మనము కాకపోతే, ఎవరు? ఇప్పుడే కాకపోతే, ఎప్పుడు?"**

ప్రతి వ్యక్తికి అల్లాహ్ ప్రసాదించిన కొన్ని బలాలు, నైపుణ్యాలు ఉన్నాయి. స్వచ్ఛంద సేవ అనేది ఆ వరాలను ఉపయోగించి, ఉద్దేశంతో సేవ చేసి, మీ సమాజంలో నిర్మాణపరమైన కరుణను తీసుకురావడానికి ఉన్న ఒక పవిత్ర మార్గం.

మీ సమయాన్ని దానం చేయండి. మీ నైపుణ్యాన్ని అందించండి. మీ హృదయంతో నాయకత్వం వహించండి.

మీ కృషి పవిత్రమైనది. అది మీకు వ్యక్తిగత సంతృప్తిని, ఆధ్యాత్మిక ఎదుగుదలను అంతిమంగా దైవిక ప్రతిఫలాన్ని సంపాదించే మార్గాన్ని అందిస్తుంది. సేవ కేవలం ఒక విధి కాదు; ఇది అత్యున్నత ఆరాధన.

**- ముహమ్మద్ అబ్దుల్ మాజిద్**

# రెండు దేశాల మధ్య గొడవలు సృష్టిస్తున్న బెలూన్లు..

**వీటి దెబ్బకు ఎయిర్‌పోర్టు కూడా బంద్**

రష్యా మిత్రదేశమైన బెలారస్ నుంచి వస్తున్న వందలాది వాతావరణ బెలూన్ల కారణంగా నాటో సభ్య దేశమైన లిథువేనియా తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఈ బెలూన్లు లిథువేనియా విమానాశ్రయాన్ని లక్ష్యంగా చేసుకుని రన్‌వేల పైకి వచ్చేలా ప్రయోగిస్తున్నారని.. ఇది తమ దేశంపై జరుగుతున్న "నీచమైన హైబ్రిడ్ దాడి" అని లిథువేనియా విదేశాంగ శాఖ ఉప మంత్రి తౌరిమస్ వాలీస్ తీవ్రంగా ఖండించారు. అత్యంత తీవ్రమైన సంఘటనగా భావిస్తున్న ఇటీవలి ఘటనలో.. శనివారం రాత్రి విల్నియస్ విమానాశ్రయంలో కార్యకలాపాలు 11 గంటల పాటు నిలిచిపోయాయి. బెలారస్‌లోని అడవుల నుంచి కనీసం 60 బెలూన్లు ప్రయోగించబడ్డాయని.. వాటిలో 40 బెలూన్లు వైమానిక భద్రతకు అత్యంత కీలకమైన ప్రాంతాలకు చేరుకున్నాయని లిథువేనియా అధికారులు తెలిపారు. ఈ బెలూన్లు నిర్దిష్ట సమయ వ్యవధిలో.. రన్‌వేలను లక్ష్యంగా చేసుకుని ప్రయోగించబడుతున్నాయని విమానయాన అధికారులు పేర్కొన్నారు. మరోవైపు బెలారస్ ప్రభుత్వం లిథువేనియాపై ఎదురుదాడికి దిగింది. లిథువేనియా తమ గగనతలంలోకి డ్రోన్‌ను పంపి గూఢచర్యానికి, ఉగ్రవాద సామగ్రిని పంపడానికి ప్రయత్నించిందని ఆరోపించింది. ఈ ఆరోపణలపై బెలారస్ విదేశాంగ మంత్రిత్వ శాఖ లిథువేనియా ఛార్జ్ డి అఫైర్స్ ఎరికస్ విల్కానెకాస్‌కు సమన్లు జారీ చేసింది. తమ సార్వభౌమాధికారం, భద్రతను కాపాడుకోవడానికి అన్ని చర్యలు తీసుకునే హక్కు తమకు ఉందని బెలారస్ హెచ్చరించింది. అలాగే ఈ బెలూన్ల వ్యవహారంలో తమ ప్రమేయం నిరూపించబడితే క్షమాపణ చెప్పడానికి సిద్ధమని అధ్యక్షుడు లుకషెంకో గతంలో అన్నారు.

# ఖమ్మం జూనియర్ కబడ్డీ జట్టుకు కిట్ల పంపిణీ



**రాష్ట్రస్థాయిలో మెరిసేయాలని దయాకర్ రెడ్డి పిలుపు**


**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 4, తెలంగాణ ముచ్చట్లు;** మహబూబ్‌నగర్‌లో ఈ నెల 5 నుంచి నుంచి ప్రారంభమయ్యే జూనియర్ బాలుర తెలంగాణ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఖమ్మం జిల్లా జట్టు సిద్ధమైంది. ఈ నెల 5 నుంచి 7 వరకు జరిగే ఈ పోటీల్లో పాల్గొననున్న ఖమ్మం జట్టుకు తుంబూరు దయాకర్ రెడ్డి ప్రత్యేకంగా కబడ్డీ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... ఖమ్మం జట్టు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎక్కువమంది యువ క్రీడాకారులు ఎంపికయ్యేలా శ్రమించాలని సూచించారు. జట్టుకు మెరుగైన సాధన కోసం మ్యాట్‌ను కూడా ఏర్పాటు చేస్తామని దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కటికల క్రిస్టాఫర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమందడి సర్పంచ్ బరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సూర్య గంగా రవి

**ఎమ్మెల్యే సహకారంతో పెద్దమందడిని అభివృద్ధి పథంలో నడిపిస్తా**

**పెద్దమందడి,డిసెంబర్04(తెలంగాణ ముచ్చట్లు):** పెద్దమందడి సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రంగంలోకి దిగిన సూర్య గంగా రవి గ్రామ అభివృద్ధి పట్ల తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా స్పష్టమైన అజెండాతో ముందుకు వస్తున్నానని చెప్పారు.తాగునీరు, రోడ్లు, లైటింగ్, డ్రైనేజ్ వంటి ప్రాథమిక సదుపాయాల అభివృద్ధి నుండి మహిళలు, యువత, రైతులకు ఉపయోగపడే పథకాల అమలు వరకు ప్రతి విషయంలో సమగ్ర ప్రణాళికతో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని రవి తెలిపారు.కాంగ్రెస్ నాయకత్వం, ముఖ్యంగా మా ఎమ్మెల్యే మేఘా రెడ్డి సంపూర్ణ సహకారం నాకు పెద్ద బలం. వారి మార్గదర్శకత్వంతో పెద్దమందడి అభివృద్ధి దిశను పూర్తిగా మార్చేలా కృషి చేస్తా. గ్రామ ప్రజలు నాపై ఉంచిన నమ్మకానికి తగ్గట్టుగా ప్రతి ఇంటికి అభివృద్ధి చేరేలా పని చేస్తా అని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను ఆశీర్వదిస్తే, అభివృద్ధిని వేగవంతం చేసే ప్రజానాయకత్వం అందిస్తానని సూర్య గంగా రవి హామీ ఇచ్చారు. ప్రజలు కోరుకుంటున్న మార్పు, పురోగతి పెద్దమందడిలో నిలబెట్టడానికి కష్టపడతానని తెలిపారు.

# ఐరోపా కోరుకుంటే యుద్ధానికి మేం సిద్ధం



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఐరోపా దేశాలకు అతి తీవ్రమైన హెచ్చరిక జారీ చేశారు. యూరప్ కనుక యుద్ధాన్ని ప్రారంభించాలని కోరుకుంటే.. మేం దానికి సిద్ధంగా ఉన్నామని చెప్పుకొచ్చారు. ఉక్రెయిన్‌రష్యా యుద్ధాన్ని ముగించడానికి.. అమెరికా రాయబారి స్టీవ్ విట్కాఫ్, ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నర్ మాస్కోలో పుతిన్‌తో చర్చలు జరిపిన కీలక సమయంలో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ కామెంట్లు అంతర్జాతీయంగా కలకలం రేపాయి. రష్యాకు యూరప్‌తో యుద్ధం చేసే ఉద్దేశం లేదని పుతిన్ పునరుద్ఘాటించారు. అయితే తన హెచ్చరిక యుద్ధాన్ని నిరోధించడం కోసం మాత్రమే చేసినట్లు వివరించారు. ఉక్రెయిన్‌తో వివాదంపై ఒక అంగీకారం కుదరకుండా యూరోపియన్ నేతలు అడ్డు తగులుతున్నారని పుతిన్ ఆరోపించారు. వారికి శాంతి ఎజెండా లేదని, వారు యుద్ధానికే మద్దతు ఇస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. యూరోపియన్లు చర్చల ముసాయిదాల్లో "రష్యాకు పూర్తిగా ఆమోదయోగ్యం కాని డిమాండ్లను" చొప్పించి, పురోగతిని అడ్డుకుంటున్నారని.. అదే సమయంలో నిందను మాస్కోపై మోపాలని చూస్తున్నారని పుతిన్ ఆరోపించారు. రష్యా డ్రోన్ చొరబాట్లు, గగనతల ఉల్లంఘనలు, విధ్వంసక చర్యల నేపథ్యంలో మాస్కో లక్ష్యాలు ఉక్రెయిన్ దాటి ఉన్నాయని యూరోపియన్ ప్రభుత్వాలు చాలా కాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ట్రంప్ పరిపాలన ప్రతిపాదించిన ఉక్రెయిన్ శాంతి ప్రణాళికలో సవరణలకు సంబంధించిన చర్చల కోసం అమెరికా రాయబారి స్టీవ్ విట్కాఫ్, సలహాదారు జేర్డ్ కుష్నర్ క్రెమ్లిన్‌కు వచ్చారు. ట్రంప్ ప్రారంభంలో ప్రతిపాదించిన 28 పాయింట్ల ప్రణాళిక, రష్యా ప్రయోజనాలను ప్రతిబింబిస్తున్నందుకు కైవ్, యూరోపియన్ రాజధానుల నుంచి విమర్శలు ఎదుర్కొంది. అయితే అమెరికా దీన్ని వేగంకా సవరించింది. ముఖ్యంగా అమెరికా, ఉక్రెయిన్ అధ్యక్షులు ఫ్లోరిడాలో జరిపిన చర్చల తర్వాత ఆ 28 పాయింట్ల ప్రణాళికను 20 పాయింట్లకు తగ్గించారు. ఈ సవరించిన ప్రణాళికపై ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీ సానుకూలంగా స్పందించారు. మార్పుల అనంతరం ప్రణాళిక మెరుగ్గా ఉందని అన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక




# కల్వకుంట్ల కవిత జనంబాట కార్యక్రమం ర్యాలీలో పాల్గొన్నారు

**కాప్రా, డిసెంబర్ 04 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ నియోజకవర్గం కాప్రా డివిజన్ లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేపట్టిన జనంబాట కార్యక్రమం బుధవారం కాప్రా సర్కిల్‌లో ఉత్సాహంగా కొనసాగింది. ఈసీ ఐఎల్ చౌరస్తా నుంచి సైనిక్‌పురి వరకు యువ నాయకుడు గోగికర్ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించ గా, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జనంతో నడుస్తూ కవిత ప్రజలను ప్రత్యక్షం గా కలుసుకొని వారి సమస్యలు తెలుసుకు న్నారు. అనంతరం మీడియాతో మాట్లాడు తూ ప్రజా సమస్యలను పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యేపై కవిత తీవ్ర విమర్శలు చేశారు. మహా కుంభమేళా, శ్రీకృష్ణాష్టమి ఘటనల్లో మృతుల కుటుంబాలను పరామర్శించడం లో ఎమ్మెల్యే, ఎంపీ పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆమె ఆక్షేపించారు. కేంద్రం ప్రకటించిన రెం డులక్షల పరిహారం ఇప్పటికీ అందకపోవడం దురదృష్టకరమ న్నారు. బాధిత కుటుంబాల కు ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీలు కూడా అమలు కాలేదని పేర్కొన్నారు.ప్రభు త్వం అమలు చేస్తున్న మహిళా పథకాలు బలహీనంగా నడుస్తున్నాయని, అనేక లబ్ధి దారులు సరైన ప్రయోజనం పొందలేక పోతు న్నారని కవిత అన్నారు.మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొనడంతో జనంబాట కార్య క్రమం కాప్రాలో సందడిగా సాగింది.




# నాలాపై కల్వర్టు పనులను పరిశీలించిన కార్పొరేటర్ బన్నాల

**చిల్కానగర్, డిసెంబర్ 04 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్ అజ్మత్ నగర్ కాలనీలో సుమారు ఒక కోటి రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ఇరిగేషన్ నాళాపై కల్వర్టు పనులను కార్పొరే టర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు.అజ్మత్ నగర్ నుండి నార్త్ కల్యాణపురి, మల్లికార్జున్ నగర్ మీదుగా చిల్కానగర్‌కు వెళ్లే ఇది ప్రధాన రహదారి కావడంతో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అవసరమైన జా గ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. పనుల సమయంలో సూచిక బోర్డులు తప్పని సరిగా ఏర్పాటు చేయాలని, ప్రజలకు ప్రత్యా మ్నాయ మార్గాలు చూపించే బాధ్యత అధికా రులపై ఉందని ఆదేశించారు.కల్వర్టు పనులు మూడు నెలల్లో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ తెలిపారు.పనులు వేగవంతం కావాలంటే ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలు ఉపయోగిం చి సహకరించాలని కూడా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏఈ రాధిక, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్రెడ్డి, కోకొండ జగన్ శ్యామ్, కాలనీ అసోసియే షన్ అధ్యక్షులు అతిశేష రాథోడ్, ప్రొఫెసర్ లాలయ్య, సునీల్, గోపాల్ రావు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికైన మూడు వెంకట్ నాయక్‌కు అభినందనలు

**అభినందించిన మాంటిస్సోరి పాఠశాల ప్రిన్సిపాల్ మూడు నాగేశ్వరరావు**

**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 4,తెలంగాణ ముచ్చట్లు;** లక్ష్మీదేవి పల్లి తండా సర్పం చ్‌గా మూడు వెంకట్ నాయక్ ఏకగ్రీవం గా ఎన్నిక కావడంతో గ్రామంలో హర్షాతి రేకాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా కాకరవాయి మాంటిస్సోరి పాఠశాల యా జమాన్యం మరియు పాఠశాల ప్రిన్సిపాల్ మూడు నాగేశ్వరరావు,మూడు వెంకట్ నాయక్‌ను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామాభివృద్ధి దిశగా నూతన కార్యక్రమా లు చేపట్టి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తారని మూడు నాగేశ్వరరావు విశ్వాసం వ్యక్తం చేశారు.



# ప్రచారంలో దూసుకుపోతున్న జల్తారి రేణుక & శ్రీనివాస్



**వేలేరు, 04 డిసెంబర్ (తెలంగాణ ముచ్చట్లు):** వేలేరు మండలం పీచర గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. గ్రామ సర్పంచ్ బరిలో ఉన్న అభ్యర్థి జల్తారి రేణుక ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుస్తున్నారు. గ్రామ అభివృద్ధి కోసం తమకు ఓటేసి గె లిపించాలని ప్రజలను కోరారు. గ్రామంలో ఉన్న సమస్యలను పరి ష్కరించడం, అభివృద్ధి పనులకు కృషి చేయడం తమ ముఖ్య లక్ష్య మని రేణుక తెలిపారు. ప్రచార కార్యక్రమంలో గ్రామ ప్రజలు అభ్యర్థిని స్వాగతించారు.

ఈ కార్యక్రమంలో జల్తారి రేణుక & శ్రీనివాస్, 5వ వార్డు మెంబర్ నాగారపు లక్ష్మి, 6వ వార్డు మెంబర్ పెండ్లి వెంకటేష్, మనోహర్, సంపత్, ప్రజలు కా ర్యకర్తలు పాల్గొన్నారు.



# నామినేషన్ కార్యక్రమంపై పర్యవేక్షణ

**వేలేరు, 04 డిసెంబర్ (తెలంగాణ ముచ్చట్లు):** వేలేరు మండలం కన్నారం గ్రామంలో నామినేషన్ ప్రక్రియ సజావుగా కొనసాగుతున్న నేపథ్యంలో, వేలేరు ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో ధర్మ సాగర్ సిఐ శ్రీధర్ నామినేషన్ సరళిని పర్యవేక్షించారు. గ్రామంలో ఏర్పాటైన బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్లు, నియమాలు పాటిస్తున్న విధానంపై పరి శీలించారు.

తద్వారా నామినేషన్ బందోబస్త్ డ్యూటీలో ఉన్న ఆఫీసులకు బ్రీఫింగ్ ఇచ్చి, ఎన్నికల కోడ్ అమలు, శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి అల సత్వం లేకుండా వ్యవహరించాలని సూచించారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సమన్వయంతో పనిచేయాలని సిబ్బంది కి ఆదేశాలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు. అధికారులు గ్రామంలోని ప్రధాన ప్రాంతాలను సం దర్శించి భద్రతా చర్యలను మరింత బలపరిచారు.




# దత్తాత్రేయ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు

**మల్కాజ్గిరి, డిసెంబర్ 04 (తెలంగాణ ముచ్చట్లు):** దత్తాత్రేయ జయంతి సంద ర్భంగా మల్కాజ్గిరి గౌతమ్‌నగర్ డివిజన్ వాణి నగర్‌లోని శ్రీ విజయ వినాయక స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మర్రి మమతారెడ్డి, గౌతమ్‌నగర్ కార్పొ రేటర్ మేకల సునీత, రాము యాదవ్ పాల్గొన్నారు.వారు ప్రత్యేక పూజల్లో పాల్గొని ప్రజల శాంతి, అభివృద్ధి కోసం ఆరాధనలు చేశారు. దేవాలయాల అభివృద్ధి సమాజంలోని సాంస్కృతిక విలువలను మరింత బలపరుస్తోందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో దేవాలయ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.



# సమ్మిట్ బందోబస్తుపై రాచకొండ సిపి సమీక్ష

**ఏర్పాట్లను పరిశీలించిన రాచకొండ సీపీ సుధీర్ బాబు ఐపీఎస్**

రాచకొండ సురక్ష, డిసెంబర్ 04 (తెలంగాణ ముచ్చట్లు): రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం ఫ్యూచర్ సిటీలో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ నేపథ్యంగా భద్రతా ఏర్పాట్లపై రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు డీజీ (ఫైర్) విక్రం సింగ్ మాన్, ఐఏఎస్ అధికారి శశాంక్‌తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమావేశమై ఏర్పా ట్లను పరిశీలించారు.అగ్ని ప్రమాదాల నివారణ, అత్యవసర చర్యలు, సమ్మిట్ ప్రాంగణంలో బందోబస్త్ అమలు విధానంపై అధికారులకు వివరంగా సూచనలు చేశారు. అంతర్జాతీయ ప్రమా ణాలతో జరిగే ఈ సమ్మిట్‌లో ఏ తప్పిదం చోటుచేసుకోకుండా అన్ని శాఖలు సమ న్వయంతో పని చేయాలని సీపీ ఆదేశిం చారు.ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్, స్పెషల్ బ్రాంచ్, ఇంటెలిజెన్స్, అక్టోపస్, గ్రేహౌం డ్స్‌తో పాటు డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ యూనిట్లను పెద్ద ఎత్తున మోహరించను న్నట్లు తెలిపారు.సుమారు 600 మంది అంతర్జాతీయ, దేశీయ ప్రతినిధులు హాజ రుకానున్న నేపథ్యంలో మూడంచెల భద్ర తను అమలు చేయనున్నారు. ఫ్యూచర్ సిటీ ప్రాంగణంలో వెయ్యికిపైగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని సెంట్రల్ పోలీస్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధా నం చేశారు.ట్రాఫిక్ నిర్వహణ కోసం 1000 మంది ట్రాఫిక్ సిబ్బందిని, ట్రాఫిక్ మార్షల్స్‌ను కూడా వినియోగించనున్నా రు. రహదారి మళ్లింపులు, బారికేడ్లు, వాహనాల పార్కింగ్ వంటి చర్యలను ప్రత్యేకంగా సమన్వయం చేయనున్నా రు. సమ్మిట్ రోజుల్లో సాధారణ ప్రజలకు అసౌకర్యం కలగకుండా సంబంధిత మా ర్గాల్లో రెండు రోజులపాటు ట్రాఫిక్ మళ్లిం పులు అమల్లో ఉంటాయని అధికారులు వెల్లడించారు.



# మరో 28 పైసలు పడిపోయిన రూపాయి విలువ..

గత కొంత కాలంగా రూపాయి విలువ రోజు రోజుకు పడిపోతూనే ఉంది. తాజాగా మరో 28 పైసలు పడిపోయి.. కార్డు కనిష్ట స్థాయికి పతనం అయింది. దీంతో భారత రూపాయి విలువ నేటి ప్రారంభ ట్రేడింగ్‌లో అమెరికన్ డాలర్‌తో పోలిస్తే భారీగా క్షీణించింది. ఈ రోజు ఒక డాలర్‌తో పోలిస్తే ?90.43 వద్ద చారిత్రక కనిష్ట స్థాయిని నమోదు చేసింది. డాలర్ బలపడటం, దేశీయంగా పెరిగిన డిమాండ్ కారణంగానే ఈ పతనం సంభవించింది. విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు భారత మార్కెట్ల నుంచి నిధులను ఉపసంహరించుకోవడం, అలాగే ముడి చమురు వంటి వస్తువుల దిగుమతి దారులు డాలర్ల కోసం నిరంతరం డిమాండ్ చేయడంతో రూపాయిపై ఒత్తిడి పెరిగినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ముఖ్యంగా, భారత్‌అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం ఆలస్యం కావడం, అనిశ్చితి కొనసాగడం కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్కెట్లలో జోక్యం చేసుకుంటున్నప్పటికీ, డాలర్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను అదుపు చేయలేకపోతోంది. రూపాయి ఈ విధంగా బలహీనపడటం దేశ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా దిగుమతులపై ఆధారపడిన పరిశ్రమలు, సామాన్యులపై తీవ్రమైన భారాన్ని పెంచే అవకాశం ఉన్నట్లు పారిశ్రామిక వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# బీమా కవచ్, ప్రొటెక్షన్ ప్లస్..
## ఎల్ఐసీ నుంచి రెండు కొత్త స్కీమ్స్




లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. మరో రెండు కొత్త పథకాల్ని ఆఫర్ చేస్తోంది. వీటిల్లో ఎల్ఐసీ బీమా కవచ్ నాన్ పార్టిసిపేటింగ్, నాన్ లింక్డ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్ ఒకటి.ఇది ప్యూర్ రిస్క్ కవరేజీ అందిస్తుంది. మరొకటి ఎల్ఐసీ ప్రొటెక్షన్ ప్లస్ స్కీమ్.. ఇది నాన్ పార్టిసిపేటింగ్, లింక్డ్ లైఫ్ ఇన్సూరెన్స్ సేవింగ్స్ ప్లాన్. ఈ రెండు ప్రొడక్ట్స్.. భారతదేశంలోని పౌరులు మాత్రమే కొనుగోలు చేసేందుకు వీలుంటుంది. ఇది ఎల్ఐసీ ఉత్పత్తుల శ్రేణిని మరింత మెరుగుపరుస్తుందని.. ఇంకా మార్కెట్ ఉనికిని మరింత విస్తరించి బలోపేతం చేస్తుందని ఎల్ఐసీ నమ్ముతోంది. ఎల్ఐసీ బీమా కవచ్ ప్లాన్ విషయానికి వస్తే ఇది ఇండివిడ్యువల్, నాన్ లింక్డ్, నాన్ పార్టిసిపేటింగ్ ప్యూర్ రిస్క్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్. ప్రధానంగా ఈ ప్లాన్ జీవిత బీమా రక్షణపైనే దృష్టి సారిస్తుంది. ఇక్కడ పాలసీదారు.. పాలసీ వ్యవధిలోనే మరణించినట్లయితే వారి కుటుంబానికి ఆర్థిక భద్రత అందిస్తుందని చెప్పొచ్చు. నాన్ పార్టిసిపేటింగ్ అంటే ఇక్కడ బోనస్ వంటివి ఉండవు. అంటే మెచ్యూరిటీపై బోనస్ లభించదని చెప్పొచ్చు. ఇది మార్కెట్ లింక్డ్ కాదు కాబట్టి.. పెట్టుబడి నష్టభయాలు ఏం ఉండవని తెలుసుకోవాలి. ఈ ప్లాన్ గురించి పూర్తి సమాచారం.. డిసెంబర్ 3న స్కీమ్ లాంఛ్ అయిన తర్వాత తెలుస్తుందని చెప్పొచ్చు. ఎల్ఐసీ ప్రొటెక్షన్ ప్లస్ అనేది ఒక సేవింగ్స్ ప్లాన్. ఇది నాన్ పార్టిసిపేటింగ్ స్కీమ్. అయితే బీమా కవచ్‌కు భిన్నంగా ఇది మార్కెట్ లింక్డ్ ఇండివిడ్యువల్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్. అంటే పెట్టుబడిపై నష్టభయం ఉంటుంది. అయితే ఇక్కడ జీవిత బీమా రక్షణ అందిస్తూ.. పొదుపు ప్రయోజనాల్ని కూడా కల్పిస్తోంది. రెండు రకాల ప్రయోజనాలు ఉంటాయన్నమాట. వ్యక్తిగతంగా, అలాగే కుటుంబ పరంగా భద్రత, పెట్టుబడి సదుపాయాల్ని అందిస్తోంది.అంతకుముందు కూడా ఎల్ఐసీ.. అక్టోబర్ నెలలో రెండు కొత్త ప్రొడక్ట్స్ తీసుకొచ్చింది. అవి మహిళల కోసం ఉద్దేశించిన ఎల్ఐసీ బీమా లక్ష్మి ఒకటి కాగా.. మరొకటి ఎల్ఐసీ జన్ సురక్షా ప్లాన్. ఇవి ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయి. ఇప్పుడు రెండు కొత్త పథకాల గురించి పూర్తి సమాచారం కోసం ఇంకొక్క రోజు ఎదురుచూడాలి. ఎల్ఐసీ ఇటీవల జులై సెప్టెంబర్ త్రైమాసికంలో రూ. 10,098 కోట్ల నికర లాభం ప్రకటించింది. ఇది అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే సమయంతో పోలిస్తే 31 శాతం ఎక్కువ. నికర ప్రీమియం ఆదాయం రూ. 1,26,930 కోట్లుగా నమోదైంది. ఎల్ఐసీ షేర్ ధర సెషన్‌లో స్వల్పంగా పెరిగి రూ. 883 వద్ద ముగిసింది. మార్కెట్ విలువ రూ. 5.59 లక్షల కోట్లుగా ఉంది.



# ఇండిగో విమానాల రద్దుపై డీజీసీఏ దర్యాప్తు


ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో విమానాల రద్దు, ఆలస్యంపై నియంత్రణ సంస్థ డీజీసీఏ బుధవారం దర్యాప్తును ప్రారంభించింది. ప్రస్తుత పరిస్థితికి కారణాలు, విమానాల రద్దు, ఆలస్యాన్ని తగ్గించేందుకు తీసుకున్న ప్రణాళికలు, చర్యలపై వివరణ ఇవ్వాలని కోరింది. డీజీసీఏ ఎప్పటికప్పుడు పరిస్థితులు, పరిణామాలను పరిశీలిస్తోందని, ప్రయాణీకులకు కలిగే అసౌకర్యాన్ని తగ్గించేందుకు విమానాల రద్దు, ఆలస్యాన్ని తగ్గించేందుకు ఇండిగోతో ఎప్పటికప్పుడు సంప్రదిస్తున్నట్టు అధికారులు తెలిపారు. ఇటీవల ఇండిగో ఇచ్చిన పనితీరుపై సమాచారం ప్రస్తావించిన డీజీసీఏ, నవంబర్‌లో మొత్తం 1,232 విమానాలను రద్దు చేసింది. వీటిలో సిబ్బంది, కొత్త ఎఫ్‌డీటీఎల్ నిబంధనల పరిమితుల కారణంగా 755 విమానాలు ఉన్నాయని తెలిపింది. అలాగే, విమానాశ్రయాల పరిమితుల కారణంగా 258, ఎయిర్ ట్రాఫి కంట్రోల్ వ్యవస్థ వైఫల్యం కారణంగా 92 విమానాలు, ఇతర కారణాలతో మరో 127 విమానాలు రద్దు అయ్యాయని ఇండిగో వివరించినట్టు డీజీసీఏ వెల్లడించింది. కాగా, దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థగా ఉన్న ఇండిగో బుధవారం ఒక్కరోజే వివిధ ఎయిర్‌పోర్టులలో 100కి పైగా విమానాలను, రెండు రోజుల వ్యవధిలో 300కి పైగా విమానాలను రద్దు చేసింది. సిబ్బంది కొరత కారణంగా కొన్ని విమానాలను ఆలస్యంగా నడుపుతున్నట్టు, అనేక సేవల్లో అంతరాయం ఏర్పడిందని, కార్యకలాపాలను మరో 48 గంటల్లో సరిదిద్దనున్నట్టు ప్రకటించింది.

# హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో
## బంగారం-వెండి ధరలు సడన్ డ్రాప్..




హైదరాబాద్‌లోని బులియన్ మార్కెట్ ఈరోజు ఒక్కసారిగా మార్పు చెందింది. అంతర్జాతీయ మార్కెట్ ట్రెండ్స్ మరియు స్థానిక డిమాండ్ కారణంగా బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. ఈ మార్పు రత్నాల షాపుల్లో కొనుగోలుదారుల్లో ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. ముఖ్యంగా, పండుగలు, వివాహాల సీజన్‌లో ఇలాంటి డ్రాప్ ఎంతో ప్రయోజనకరంగా మారుతుంది. మార్కెట్ విశ్లేషకులు ఈ తగ్గుదల తాత్కాలికమేనని, త్వరలో మళ్లీ పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. 24 క్యారెట్ బంగారం ధరలు ఈరోజు గణనీయంగా పడిపోయాయి. 10 గ్రాములకు రూ.220 తగ్గి, ఇప్పుడు రూ.1,30,360కు చేరాయి. ఈ మార్పు పెద్ద మొత్తంలో కొనుగోలు చేసే వారికి పెద్ద లాభంగా మారింది. గత కొన్ని రోజుల్లో ధరలు ఎక్కువగా ఉండటంతో, ఇప్పుడు ఇది సరైన సమయంగా మారింది. రత్నాల డిజైనర్లు కూడా ఈ రేట్లతో కొత్త మోడల్స్‌ను తయారు చేయడంలో ఆసక్తి చూపుతున్నారు. 22 క్యారెట్ పసిడి ధరలు కూడా ఇదే రీతిలో తగ్గాయి. 10 గ్రాములకు రూ.200 పతనమై, ఇప్పుడు రూ.1,19,500 పలుకుతోంది. ఈ రేట్ గ్రామ జ్యువెలరీలకు మరింత అందుబాటులా మారింది. సాధారణ కొనుగోలుదారులు ఈ అవకాశాన్ని పొందుతున్నారు. మార్కెట్ ట్రేడర్లు ఈ తగ్గుదలకు గ్లోబల్ ఎకనామిక్ ఫ్యాక్టర్లను కారణంగా చెబుతున్నారు. వెండి ధరలు కూడా గణనీయంగా తగ్గాయి, కేజీకి రూ.1,000 పడిపోయి రూ.2,00,000గా ఉన్నాయి. ఇది ఇండస్ట్రియల్ యూస్‌లో వెండిని ఉపయోగించే వ్యాపారులకు మంచి వాతావరణాన్ని సృష్టించింది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ ధరలు దాదాపు సమానంగానే ఉన్నాయి. ఈ మార్పు మొత్తం దక్షిణ భారత మార్కెట్‌కు ప్రభావం చూపుతోంది.

# అమెరికాకు మూడు రెట్లు
## పెరిగిన స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు



అంతర్జాతీయ వాణిజ్యంలో సవాళ్లు ఉన్నప్పటికీ, ఈ ఏడాది అక్టోబర్‌లో మనదేశం నుంచి అమెరికాకు స్మార్ట్‌ఫోన్ల ఎగుమతులు మూడు రెట్లు పెరిగి 1.47 బిలియన్ డాలర్ల(రూ. 13.26 వేల కోట్ల)కు చేరుకున్నాయి. గతేడాది అక్టోబర్‌లో వీటి ఎగుమతుల విలువ 0.46 బిలియన్ డాలర్లు(రూ. 4,150 కోట్లు)గా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్‌అక్టోబర్ మధ్య కాలంలో అమెరికాకు స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 10.78 బిలియన్ డాలర్ల(రూ. 97 వేల కోట్లకు పైగా) పెరిగాయి. గత సంవత్సరం ఇదే కాలంలో 3.60 బిలియన్ డాలర్లు(రూ. 32.5 వేల కోట్లు)గా ఉందని డేటా పేర్కొంది. అమెరికా ప్రభుత్వం విధించిన అధిక టారిఫ్ సంబంధిత అనిశ్చితులు డిమాండ్, ధరలపై ప్రభావం చూపే ప్రమాదం ఉన్నప్పటికీ స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు స్థిరంగా ఉన్నాయని ఓ అధికారి తెలిపారు. ప్రధాన కంపెనీలు ముఖ్యంగా యాపిల్ చైనా నుంచి భారత్‌కు ఉత్పత్తిని మార్చడం వల్ల మన దేశం నుంచి ఎక్కువ ఎగుమతులు నమోదవుతున్నాయి. ఇదే సమయంలో భారత ప్రభుత్వం స్థానిక తయారీకి విధానాలు, ప్రోత్సాహకాలతో మద్దతివ్వడంతో హైఎండ్ స్మార్ట్‌ఫోన్‌లు ఇప్పుడు మనదేశంలోనే తయారవుతున్నాయి. పెరుగుతున్న తయారీ, సరఫరా కారణంగా భారత్‌లో ఉత్పత్తి పెరిగి ఎగుమతుల సామర్థ్యం ఊపందుకుంది. మరోవైపు ప్రపంచ వాణిజ్యంలో నెలకొన్న ఉద్రిక్తతలు అమెరికా కొనుగోలుదారులకు భారత్ నుంచి ఎక్కువ కొనేందుకు కారణమయ్యాయి. ఈ పరిణామాలు యాపిల్‌తో పాటు శాంసంగ్, మోటొరోలా వంటి ఇతర స్మార్ట్‌ఫోన్ బ్రాండ్లు కూడా భారత్ నుంచి ఎగుమతులు పెంచేందుకు దోహదపడ్డాయి.



# ఏడాదిలో సరికొత్త టోల్ వ్యవస్థ..
## కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక ప్రకటన

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక ప్రకటన చేశారు. ప్రస్తుత టోల్ వసూలు వ్యవస్థ ఏడాదిలోపే కనుమరుగవుతుందని అన్నారు. ఇప్పటికే పది చోట్ల ప్రవేశపెట్టిన కొత్త టోల్ వ్యవస్థను త్వరలో దేశవ్యాప్తంగా విస్తరించనున్నామని లోక్ సభలో ప్రకటించారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ ఎలక్ట్రానిక్ టోల్ కనెక్షన్ ప్రోగ్రామ్ ను అభివృద్ధి చేసినట్టు తెలిపారు. ఇది దేశవ్యాప్తంగా ఎలక్ట్రానిక్ టోల్ చెల్లింపులకు ఒకే వేదికగా పనిచేస్తుందన్నారు. ప్రస్తుతం రూ.10లక్షల కోట్ల రూపాయల విలువైన 4,500 హైవే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నట్టు నితిన్ గడ్కరీ వెల్లడించారు. ఇదిలా ఉంటే కొత్త టోల్ వ్యవస్థ విధానంలో శాటిలైట్స్ సాయంతో టోల్ విధించనున్నారు. దీంతో టోల్ చెల్లించడానికి అసలు టోల్ గేట్ వద్ద ఆగే అవసరం ఉండదు. ఆటో మెటిక్ గా టోల్ రుసుము చెల్లిస్తూ వాహనాలు వెళ్లిపోవచ్చు. ఈ విధానం అమలులోకి వస్తే టోల్ బూత్‌లు కూడా ఎత్తేస్తారు.

# అన్ని పాన్ మసాలా ప్యాకేజీలపైనా
## రిటైల్ ధర తప్పనిసరి




దేశంలోని పాన్ మసాలా వ్యాపారులకు వినియోగదారుల వ్యవహారాల శాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. తయారు చేసే అన్ని పాన్ మసాలా ప్యాకేజీలు పరిమాణం లేదా బరువుతో సంబంధం లేకుండా లీగల్ మెట్రాలజీ(ప్యాకేజ్‌డ్ కమోడిటీస్) రూల్స్2011 ప్రకారం, రిటైల్ సేల్ ధర(ఆర్ఎస్‌పీ), ఇతర తప్పనిసరి డిక్లరేషన్లను ప్యాకేజీపై కనబడేలా చూసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నిబంధన 2026, ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. నిదేశించిన తేదీ నుంచి పాన్ మసాలా తయారీదారులు, ప్యాకర్లు, దిగుమతిదారులందరూ దీన్ని అమలు చేసేలా చూసుకోవాలని అధికారిక ప్రకటనలో ఆ శాఖ పేర్కొంది. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో గతంలో 10 గ్రాములు లేదా అంతకంటే తక్కువ బరువున్న చిన్న ప్యాక్‌లు కొన్ని డిక్లరేషన్‌ల నుంచి పొందిన మినహాయింపును కూడా కోల్పోతాయి. ఇప్పుడు, ఈ చిన్న ప్యాక్‌లు కూడా వాటి లేబుల్‌లపై రిటైల్ సేల్ ధరను ముద్రించాలి, 2011 నిబంధనల ప్రకారం అవసరమైన అన్ని డిక్లరేషన్‌లను ప్రదర్శించాలి. ఈ నిర్ణయం వల్ల అన్ని ప్యాక్ పరిమాణాలలో పారదర్శక ధరల సమాచారం గురించి వినియోగదారులకు తెలుస్తుందని వినియోగదారుల వ్యవహారాల విభాగం తెలిపింది. చిన్న ప్యాక్‌లపై తప్పుదారి పట్టించే లేదా మోసపూరిత ధరలను నివారించడానికి, వినియోగదారులు సరైన సమాచారంతో ఉన్న ఉత్పత్తులను కొనుగోలు చేయడంలో నిర్ణయం తీసుకునేందుకు సహాయపడుతుందని విభాగం పేర్కొంది.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

తెలుగు దిన పత్రిక

## అమెరికా ఇమ్మిగ్రేషన్ గేట్లు మూసివేసిన ట్రంప్




అమెరికా ప్రభుత్వం తీసుకున్న ఈ తాజా నిర్ణయం ఇమ్మిగ్రేషన్ విధానాల్లో భారీ మలుపు తిప్పింది. సిటిజన్‌షిప్ దరఖాస్తుల నుంచి గ్రీన్ కార్డ్ ప్రాసెసింగ్ వరకు, అన్ని రకాల ఇమ్మిగ్రేషన్ అప్లికేషన్ల స్వీకరణను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ చర్య దేశవ్యాప్తంగా విస్తృచ్చి, లక్షలాది మంది అభ్యర్థుల భవిష్యత్తును అనిశ్చితంగా మార్చింది. ట్రంప్ పరిపాలనలో ఇది మరోసారి దేశ భద్రతను పైచేయి చేసిన దృష్టాంతంగా నిలిచింది. ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమై, హ్యూమానిటేరియన్ సంస్థల నుంచి విమర్శలు ఎదుర్కొంది. ట్రంప్ ప్రభుత్వం ఈ ఆంక్షలను 19 నాన్‌యూరోపియన్ దేశాలపై విధించడం ద్వారా గ్లోబల్ ఇమ్మిగ్రేషన్ డైనమిక్స్‌ను మార్చేసింది. అఫ్గానిస్థాన్, సోమాలియా వంటి దేశాలు ఈ జాబితాలో ముందుంజలో ఉన్నాయి, ఇవి ఇంతకుముందు కూడా ట్రావెల్ బ్యాన్‌లకు గురైనవి. ఈ దేశాల నుంచి వచ్చే వీసా అప్లికేషన్లు పూర్తిగా ఆపేసి, భవిష్యత్ ప్రవేశాలను కఠినంగా నియంత్రించారు. ఈ చర్యలు ఆర్థిక, సామాజిక రంగాల్లో ప్రభావం చూపుతూ, అమెరికాలో ఉండే డైవర్స్ కమ్యూనిటీలను కలవరపరిచాయి. అధికారులు ఈ ఆంక్షలను 'ప్రతిపక్ష దేశాలతో సంబంధాల ఆధారంగా' అమలు చేస్తామని స్పష్టం చేశారు. నేషనల్ సెక్యూరిటీ మరియు ప్రజల భద్రతను కాపాడటానికి మాత్రమే ఈ నిర్ణయం తీసుకున్నామని అమెరికా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇటీవలి ఘటనలు, ముఖ్యంగా అఫ్గానిస్థాన్ నుంచి వచ్చిన పౌరుడు చేసిన నేషనల్ గార్డ్‌పై దాడి, ఈ చర్యకు ప్రధాన కారణంగా చెప్పబడింది. ఈ దాడి దేశ రక్షణ సిస్టమ్‌లో గ్యాప్‌లను బహిర్గతం చేసి, ప్రభుత్వానికి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని తెలియజేసింది. అధికారులు, "భద్రతా ప్రమాదాలను నివారించడానికి ముందుగానే చర్యలు తీసుకోవడం మన బాధ్యత" అని పేర్కొన్నారు. ఈ నిర్ణయం ద్వారా అమెరికా తన సరిహద్దులను మరింత గట్టిగా మూసివేసుకున్నట్టుగా కనిపిస్తోంది. ఈ ఇమ్మిగ్రేషన్ ఫ్రీజ్ ప్రపంచవ్యాప్తంగా తీవ్ర చర్చలకు దారితీసింది, ముఖ్యంగా మానవ హక్కుల సంస్థలు దీన్ని విమర్శిస్తున్నాయి. లక్షలాది మంది రెఫ్యూజీలు, విద్యార్థులు, పనివారు తమ కలలు ఆపివేసుకోవలసి వచ్చింది. ట్రంప్ ప్రభుత్వం ఈ చర్యలు తాత్కాలికమేనని చెప్పినప్పటికీ, దీని దీర్ఘకాలిక ప్రభావాలు ఆర్థిక వ్యవస్థపై ఉండవచ్చు. భవిష్యత్తులో ఈ పాలసీలు మరింత కఠినమవుతాయా అనేది ప్రశ్నార్థకమే, కానీ ఒకటి స్పష్టం అమెరికా భద్రతను పైచేయి చేసుకుంటోంది.

## ద్వైపాక్షిక సంబంధాలు ముఖ్యం.. పుతిన్ భారత పర్యటనపై శశి థరూర్ వ్యాఖ్యలు



ఈ రోజు సాయంత్రం రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటనకు వస్తున్న విషయం తెలిసిందే. ఈ పర్యటన పై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ స్పందిస్తూ.. ద్వైపాక్షిక సంబంధాలు ముఖ్యమని చెప్పుకొచ్చారు. పార్లమెంట్ ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.."భారతదేశానికి రష్యా, చైనా, అమెరికా వంటి దేశాలతో ముఖ్యమైన ద్వైపాక్షిక సంబంధాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ నొక్కిచెప్పారు. ఒక సంబంధం యొక్క స్వభావాన్ని మరొక సంబంధం నిర్ణయించాల్సిన అవసరం లేదని చెప్పే ప్రతిపాదనను తాము అంగీకరించబోమని ఆయన స్పష్టం చేశారు. ప్రతి దేశంతో మంచి సంబంధం కలిగి ఉండాలని, నిబంధనలను వాస్తవానికి నిర్ణయించుకోవడానికి మనకు సార్వభౌమ స్వయంప్రతిపత్తి ఉండాలని ఆయన అన్నారు. ఈ స్ఫూర్తితోనే భారత్ రష్యా, అమెరికా, చైనాతో మంచి సంబంధాలను కొనసాగిస్తున్నామని తాను నమ్ముతున్నానని థరూర్ తెలిపారు. వివిధ సమయాల్లో వేర్వేరు ప్రాధాన్యతలు ఉంటాయని, అయితే అధ్యక్షుడు పుతిన్ ఇక్కడ ఉన్నప్పుడు సంతకాలు చేయగల కొన్ని సాధ్యమైన ఒప్పందాలను రూపొందించడానికి నిపుణుల స్థాయిలో ఇప్పటికే చాలా చర్చలు జరిపినట్లు తాను భావిస్తున్నానని చెప్పారు. ఆ ఒప్పందాలు భారతదేశానికి చాలా విలువైనవి గా ఉంటాయని ఈ సందర్భంగా శశి థరూర్ మీడియాతో చెప్పుకొచ్చారు.

# మునీర్ తీవ్రవాది.. భారత్‌తో యుద్ధాన్ని కోరుకుంటున్నాడు



పాకిస్థాన్ మాజీ ప్రధాన మంత్రి ఇమ్రాన్ ఖాన్ ముగ్గురు సోదరిల్లో ఒకరైన అలీమా ఖాన్.. ఆ దేశ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో యుద్ధానికి ఆసీం మునీర్ ఆత్రుతగా ఎదురుచూస్తుంటే. తన సోదరుడు ఇమ్రాన్ మాత్రం పొరుగు దేశంతో స్నేహపూర్వక సంబంధాలు పెంచుకోవాలని ప్రయత్నించాడని అన్నారు. మునీర్ ఓ ఇస్లామిక్ తీవ్రవాది అని, ముస్లిం సంప్రదాయవాది అని అలీమా దుయ్యబట్టారు. స్కై న్యూస్‌లో 'ది వరల్డ్ విత్ యల్డా హకీమ్' కార్యక్రమంలో ఇమ్రాన్ ఖాన్ సోదరి ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది మే నెలలో భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలకు కారణం ఏంటి అన్న ప్రశ్నకు.. మునీర్ అని ఆమె సమాధానం ఇచ్చారు. ఉపాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసీమ్ మునీర్ మత తీవ్రవాదానికి ప్రభావితమైన ఓ ఇస్లామిస్ట్.. ఇస్లామిక్ పరంపరవాది. ఇదే కారణం వల్ల పొరుగు దేశంతో యుద్ధం చేయాలన్న ఆత్రుత ఉంటుంది. అతడి ఇస్లామిక్ తీవ్రవాద భావాలు, సంప్రదాయవాదం ఇస్లాంను నమ్మని వారితో పోరాడాలని ప్రేరేపిస్తాయి" అని అలీమా ఖాన్ ధ్వజమెత్తారు. ఇక తన సోదరుడు ఇమ్రాన్‌ను స్వచ్ఛమైన స్వేచ్ఛావాదిగా ఆమె అభివర్ణించారు. ఉ ఇమ్రాన్ ఖాన్ అధికారంలోకి వచ్చినప్పుడు చూస్తే భారత్, అలాగే బీజేపీతోనూ స్నేహంగా ఉండేందుకు ప్రయత్నించాడు.. కానీ, ఈ ఇస్లామిక్ తీవ్రవాది ఆసీం మునీర్ పదవిలో ఉంటే భారత్‌తో యుద్ధం తప్పదు... భారత్ మాత్రమే కాదు, దాని మిత్రదేశాలు కూడా దాని ప్రభావాలను అనుభవించాల్సి వస్తుంది" అని ఆమె ఆరోపించారు. తన సోదరుడు ఇమ్రాన్ గొప్ప ఆస్తి అని, అతడ్ని జైలు నుంచి విడిపించడానికి పశ్చిమ దేశాలు మరింత ప్రయత్నించాలని అలీమా విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గామ్ వద్ద పర్యాటకులపై పాకిస్థాన్ ఉగ్రవాదులు దాడి తెగబడి 26 మంది అమాయకుల ప్రాణాలను తీశారు. దీనికి ప్రతీకారంగా భారత సైన్యం మే 7న ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోకి చొచ్చుకెళ్లి జైషేమహమ్మద్, లష్కరే తొయిబా, హిజ్బుల్ ముజాయిద్దీన్ ఉగ్రవాద సంస్థలకు చెందిన 9 స్థావరాలపై విరుచుకుపడింది. దీంతో భారత్, పాకిస్థాన్ మధ్య సైనిక ఘర్షణలు చోటుచేసుకున్నాయి. నాలుగు రోజుల పాటు కొనసాగిన ఈ ఉద్రిక్తతలు ఇరు దేశాల మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంతో తగ్గుముఖం పట్టాయి.

# భారత్ ముక్కలైతేనే మా దేశంలో శాంతి.. బంగ్లాదేశ్ మాజీ జనరల్

గతేడాది జూన్, ఆగస్టులో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్ యువత చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారి చివరకు ఆ దేశ ప్రధాన మంత్రి షేక్ హసీనా పదవి నుంచి తప్పుకుని, భారత్‌కు పారిపోయిన వచ్చారు. అప్పటి నుంచి భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య సంబంధాలు క్రమేపీ బలహీనపడుతున్నాయి. ఈ క్రమంలో భారత్‌పై ఆ దేశ నేతలు తమ అక్కసు వెళ్లగక్కుతూ రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారు. తాజాగా, బంగ్లాదేశ్ మాజీ జనరల్ అబ్దుల్లాహిల్ అమాన్ ఆజ్మీ భారత్‌పై నోరుపారేసుకున్నారు. బంగ్లా శాంతికి భారత్‌తో ముడిపెట్టారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భారత్ ముక్కలు అవ్వనంత వరకు మా దేశంలో పూర్తిస్థాయి శాంతి నెలకొదని కారుకూతలు కూశారు. బంగ్లా ఆర్మీ మాజీ జనరల్ అమాన్ ఆజ్మీ




వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవడంతో భారతీయులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బంగ్లాదేశ్ నాయకులు గతాన్ని మరిచిపోయి.. భారత్‌పై అక్కసు వెళ్లగక్కడంపై మండిపడుతున్నారు. బంగ్లా స్వాతంత్ర్యం కోసం చేసిన సహాయాన్ని మరిచి.. భారత్‌పై విషం చిమ్మం సిగ్గుచేటని తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. మొహమ్మద్ యూనస్ నాయకత్వంలోని మధ్యంతర ప్రభుత్వంతో సంబంధాల పునరుద్ధరణకు భారత్ ప్రయత్నిస్తున్న వేళ బంగ్లాదేశ్ మాజీ సైన్యాధిపతి ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. కాగా, బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో హిందువులు, పాక్‌ను వ్యతిరేకులపై నరమేధానికి పాల్పడిన యుద్ధ నేరాల్లో దోషిగా నిర్ధారణ అయిన జమాతే ఇస్లామీ మాజీ అధినేత గులామ్ అజామ్ కుమారుడే ఈ అబ్దుల్లాహిల్ అమాన్ అజ్మీ. అతడి కుటుంబ నేపథ్యం, వేర్పాటువాద రాజకీయాలతో దీర్ఘకాల అనుబంధం కారణంగా బంగ్లాదేశ్ ప్రజా వేదికలో ఆయనను వివాదాస్పద వ్యక్తిగా మార్చాయి. ఆన్‌లైన్ వేదికగా భారత్‌ను విమర్శిస్తూ, ద్వైపాక్షిక సంబంధాలను దెబ్బతీసే రీతిలో ప్రాంతీయ పరిణామాలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తుంటారు.

# ప్రతిభలకు అడ్డంకి.. పాశ్చాత్య దేశాలు తమకు తావే!

భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఇటీవల వలస నిబంధనలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా, యూరప్ వంటి పాశ్చాత్య దేశాలు తమ ఆర్థిక, సాంకేతిక ప్రయోజనాల కోసం ప్రతిభావంతులను ఆకర్షిస్తున్నాయి. కానీ, ఈ నిబంధనలను మరింత కఠినతరం చేస్తే, వాటి సొంత అభివృద్ధికి గణనీయమైన దెబ్బ తగులుతుందని ఆయన హెచ్చరించారు. గ్లోబల్ టాలెంట్ ప్రవాహం ఆగిపోతే, ఆవిష్కరణలు, ఆర్థిక వృద్ధి అంతా ప్రభావితమవుతాయి. జైశంకర్ మాటలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమై, వలస విధానాల పునర్విచారణకు దారితీస్తున్నాయి. వలస నిబంధనలు కట్టుదిట్టంగా ఉంటే, పాశ్చాత్య దేశాలు తమ సొంత ప్రయోజనాలను దెబ్బతీసుకునే ప్రమాదంలో పడతాయని జైశంకర్ స్పష్టం



చేశారు. ఉదాహరణకు, సిలికాన్ వ్యాలీలో భారతీయ, చైనీయ ఇంజనీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ ప్రతిభలు లేకపోతే, టెక్నాలజీ రంగంలో మందగించి, పోటీశక్తి తగ్గుతుంది. యూరప్‌లో కూడా, హెల్త్‌కేర్, రీన్యూవబుల్ ఎనర్జీ వంటి రంగాలు వలసదారులపై ఆధారపడి ఉన్నాయి. ఈ నిబంధనలు మరింత గట్టిగా మారితే, ఆర్థిక నష్టాలు భారీగా పెరిగి, దీర్ఘకాలిక వృద్ధి మార్గాలు మూసిపోతాయి. ప్రతిభను ఉపయోగించుకోవడం పరస్పర ప్రయోజనానికి దోహదపడుతుందని జైశంకర్ ఒక్కసారిగా చెప్పారు. టాలెంట్ కలిగిన వారిని దేశాలు ఆకర్షిస్తే, ఆవిర్భావాలు, ఉద్యోగాలు సృష్టించబడతాయి. కానీ, వారిని రానివ్వకపోతే, నికరంగా నష్టపోయేది ఆ దేశాలే అని ఆయన హెచ్చరించారు. భారత్ వంటి దేశాల నుంచి వచ్చే ప్రొఫెషనల్స్, స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తారు. ఈ పరస్పరత్వాన్ని అర్థం చేసుకోవడమే సవాలు, లేకపోతే గ్లోబల్ అసమతుల్యత పెరుగుతుంది.

# అధికారిక ఆహ్వానం అందనిదే తాను ఢిల్లీకి వెళ్లనని సిద్ధరామయ్య స్పష్టీకరణ

కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీ.కే. శివకుమార్ ఢిల్లీ పర్యటనపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డీ.కే. శివకుమార్ ఢిల్లీ వెళితే వెళ్లనివ్వండి. ఎవరైనా అడ్డు చెప్పారా అని ఆయన అన్నారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై గత కొద్దికాలంగా చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఈ చర్చకు ముగింపు పలకాలని భావించినప్పటికీ, చర్చ మాత్రం ఆగడం లేదు.ఈ నేపథ్యంలో డీ.కే. శివకుమార్ మరోసారి ఢిల్లీకి వెళ్లారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. అధికారిక ఆహ్వానం అందిన తర్వాత తాను దేశ రాజధానికి వెళతానని ఆయన స్పష్టం చేశారు.ఢిల్లీ పర్యటనలో భాగంగా డీ.కే. శివకుమార్ ఓ వివాహానికి హాజరు కావడంతో పాటు పార్టీ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉన్నట్లు సమాచారం. డీ.కే. శివకుమార్ ఢిల్లీకి పయనమవ్వగా, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు మంగళూరుకు చేరుకున్నారు. అదే కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత కే.సీ. వేణుగోపాల్ పాల్గొన్నారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రితో కలిసి భోజనం చేశారు. అయితే, ఈ సందర్భంగా తాము రాజకీయాలపై చర్చించలేదని సిద్ధరామయ్య మీడియాకు తెలిపారు.డీ.కే. శివకుమార్ ఢిల్లీ పర్యటనపై మీడియా ప్రశ్నించగా, ఆయన వెళితే వెళ్లనీయండని, తనను పిలిచినప్పుడు వెళతానని సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. తనను ఆహ్వానించలేదు కాబట్టి వెళ్లలేదని ఆయన అన్నారు. ఢిల్లీలో జరిగే సమావేశానికి సంబంధించి పార్టీ హైకమాండ్ నుంచి ఏమైనా ఆదేశాలు ఉంటే కే.సీ. వేణుగోపాల్ ద్వారా తెలియజేసేవారని ఆయన పేర్కొన్నారు.

# ప్రతిపక్ష నాయకుడితో విదేశీ ప్రముఖుల భేటీని అడ్డుకుంటున్నారు

ప్రతిపక్ష నాయకుడితో విదేశీ ప్రముఖుల భేటీని అడ్డుకుంటున్నారని రాహుల్ గాంధీ విమర్శించారు. ఈ రోజు ఉదయం పార్లమెంట్ ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. విదేశాల నుండి భారతదేశాన్ని సందర్శించే ప్రముఖులు ప్రతిపక్ష నాయకుడిని కలవడం అనేది ఒక సంప్రదాయంగా ఉండేది. కానీ ప్రస్తుతం ఆ సంప్రదాయాన్ని పాటించడం లేదని లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల హయాంలో ఈ సంప్రదాయం కొనసాగిందని ఆయన పేర్కొన్నారు. "కానీ ఈ రోజుల్లో, విదేశీ ప్రముఖులు వచ్చినప్పుడు, నేను విదేశాలకు వెళ్లినప్పుడు, ప్రతిపక్ష నాయకుడిని కలవవద్దని ప్రభుత్వం వారికి సూచిస్తోంది. ఇది వారి విధానం, వారు ఎల్లప్పుడూ ఇలానే చేస్తున్నారు" అని రాహుల్ గాంధీ విమర్శించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పర్యటనపై రాహుల్ గాంధీ స్పందిస్తూ, "మాకు అందరితోనూ సంబంధాలు ఉన్నాయి. ప్రతిపక్ష నాయకుడు భిన్నమైన దృక్పథాన్ని అందిస్తారు. మేము కూడా భారత దేశానికి ప్రాతినిధ్యం వహిస్తాము. ఇది కేవలం ప్రభుత్వం మాత్రమే చేసే పని కాదు. బయట నుంచి వచ్చే వ్యక్తులను ప్రతిపక్షం కలవడానికి ప్రభుత్వం ఇష్టపడదు." అని రాహుల్ గాంధీ అన్నారు. "మోడీ, విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ నియమాన్ని పాటించడం లేదు. ఇది వారి అభద్రతా భావం" అని రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు.



## శీతాకాలంలో ఆరోగ్యంగా ఉండాలా?

శీతాకాలంలో మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే శీతాకాలంలో అనారోగ్యానికి గురయ్యే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా ఈ కాలంలో ఆహారంపై అధిక శ్రద్ధ తీసుకోవడం చాలా అవసరం. శీతాకాలంలో మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే శీతాకాలంలో అనారోగ్యానికి గురయ్యే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా ఈ కాలంలో ఆహారంపై అధిక శ్రద్ధ తీసుకోవడం చాలా అవసరం. శీతాకాలంలో ఆరోగ్యంగా ఉండటానికి ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో దానిమ్మ రసం తాగాలని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. దానిమ్మ రసం తాగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు నయం అవుతాయట. ఖాళీ కడుపుతో దానిమ్మ రసం తాగితే మీ రోగనిరోధక శక్తి బలపడుతుంది. మీకు ఏవైనా జీర్ణ సమస్యలు ఉంటే, అవి కూడా పరిష్కరించబడతాయి. బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నట్లయితే దానిమ్మ జ్యూస్ తాగడం మంచిది. ఎందుకంటే దానిమ్మ రసం బరువు తగ్గడానికి ప్రయోజనకరంగా ఉంటుంది. దానిమ్మ జ్యూస్ ఆరోగ్యానికి మంచిది. అయితే కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఈ జ్యూస్ తాగకుండా ఉండాలి. బీపీ, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు దానిమ్మ జ్యూస్ తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది.



## నల్లగా ఉన్న ఈ ఆహారాలు.. ఆరోగ్యానికి దివ్యఔషధాలు..

చాలా మంది ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండటానికి పండ్లు, కూరగాయలను తీసుకుంటారు. అయితే.. తీసుకునే ఆహారం సరైన క్రమంలో తీసుకోవడం చాలా మంచిది. ఆరోగ్యంగా ఉండటానికి బ్లాక్ ఫుడ్స్ కూడా ఎంతగానో సహాయపడతాయి. అయితే ఆరోగ్యాన్ని కాపాడే కొన్ని బ్లాక్ ఫుడ్స్ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. మీరు ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండాలంటే ఇవి కూడా ట్రై చెయ్యండి. నల్ల అత్తిపండ్లు: అంజీర్ తీపిగా ఉంటుంది. కానీ అందులో చక్కెర పరిమాణం చాలా తక్కువగా ఉంటుంది. ప్రొటీన్, ఫైబర్ వంటి పోషకాలు అధికంగా ఉండే నల్ల అత్తి పండ్లను తినాలని వైద్యులు కూడా సూచిస్తారు. మీరు ప్రతిరోజూ రెండు నల్ల అత్తి పండ్లను రాత్రి నానబెట్టి, ఉదయం పరగడుపున తింటే చాలా మంచిది. నల్ల వెల్లుల్లి: బ్లాక్ వెల్లుల్లి రుచిని పెంచడమే కాకుండా ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. దీంతోపాటు ఈ వెల్లుల్లి గుండెకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది యాంటీ బాక్టీరియల్, క్రిమినాశక లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది అనేక ఇతర వ్యాధుల నుండి మనల్ని సురక్షితంగా ఉంచుతుంది. మినుములు: ప్రోటీన్ లోపాన్ని అధిగమించడానికి మినుములు తీసుకోవడం మంచిది. వీటిలో కార్బోహైడ్రేట్లు, విటమిన్ దీ6, పొటాషియం, కాల్షియం ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. మినుములు తినడం వల్ల గుండెతో పాటు నాడీ వ్యవస్థకు కూడా మేలు కలుగుతుంది. నల్ల ఎండుద్రాక్ష: ఎండుద్రాక్షల్లో ప్రోటీన్, పిండి పదార్థాలు, ఫైబర్, చక్కెర, కాల్షియం, సోడియం, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్ మరియు విటమిన్ సి వంటి అనేక పోషకాలు ఇందులో పుష్కలంగా లభిస్తాయి. ద్రాక్షలు గుండె, బిపి, ఎముకలు, ఉదరం, జుట్టు, చర్మానికి, రక్తహీనతకు కూడా ఇది మేలు చేస్తుంది. బ్లాక్ రైస్: చాలా మంది వైట్ రైస్ తింటారు. కానీ మీరు ఎప్పుడైనా బ్లాక్ రైస్ గురించి విన్నారా.. వీటిలో పీచు, ప్రొటీన్‌తో పాటు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. బ్లాక్ రైస్ ఒత్తిడిని తగ్గిస్తుంది. బ్లాక్ రైస్‌ను ఆహారంలో భాగం చేసుకోవడం చాలా మంచిది.

### గంటకి ఓసారి 5 నిమిషాలు నడిస్తే..

# అనారోగ్యం ఇక ఖతం



ఉదయం లేచి 45 నిమిషాల నుండి గంట పాటు వేగంగా నడవడం ఉత్తమ మార్గం. కానీ నేటి బిజీ జీవనశైలిలో, ఎవరూ దీని కోసం ఒక గంట సమయం కేటాయించలేరు. కాబట్టి మనం నడవడం మానేస్తాము. అప్పుడు మనం రోజంతా ఒకే చోట కూర్చుని ఆఫీసులో పని చేస్తాము. ఈ విషయాలు శారీరక ఆరోగ్యాన్ని చాలా చాలా చెడుగా ప్రభావితం చేస్తాయి. ప్రతి గంటకు 5 నిమిషాలు ఎందుకు నడవాలి? మనం రోజంతా ఒకే చోట కూర్చుని పని చేస్తాము. అలా జరిగినప్పుడు, కాళ్ళ కండరాలు బిగుతుగా మారుతాయి. వాటికి వశ్యత ఉండదు. ఇది ఇన్సులిన్ నిరోధకత ఉన్నవారికి పరిస్థితిని మరింత దిగజారుస్తుంది. ఈ ఐదు నిమిషాల నడక మీకు సరళంగా, ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది. ఉద్యోగాల మధ్య గంటకు ఒకసారి ఐదు నిమిషాల నడకకు సమయం లేదని చెప్పే వారు ఎవరూ లేరు. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది: మీరు గంటల తరబడి లేదా రోజంతా ఒకే చోట కూర్చున్నప్పుడు, మీ నడుము దిగువ భాగంలో, ముఖ్యంగా మీ మోకాళ్ల క్రింద రక్తం పేరుకుపోతుంది, దీని వలన మీ రక్త ప్రవాహం నెమ్మదిస్తుంది. ప్రతి గంటకు 5 నిమిషాలు లేచి నడవడం వల్ల మీ నడుము దిగువ భాగంలో రక్త ప్రవాహం పెరుగుతుంది , ఇది మీ గుండెకు తీసుకెళ్లే ఆక్సిజన్ మొత్తాన్ని పెంచుతుంది. శరీరానికి శక్తి అందుతుంది: ఒకే చోట ఎక్కువసేపు కూర్చునే వ్యక్తులు కొంచెం బద్ధకంగా ఉంటారు. వారు శారీరకంగా అలసిపోతారు. ఏదో ఒక సమయంలో, వారు తమ పనిపై దృష్టి పెట్టలేరు. పరధ్యానంలో మరియు నీరసంగా ఉంటారు. దీనికి ప్రధాన కారణం శరీర శక్తి తగ్గుతుంది. కానీ మధ్యలో ఐదు నిమిషాలు లేచి నడవడం ద్వారా, మీ మనస్సు కూడా ఉల్లాసంగా ఉంటుంది. శారీరక కదలిక, శక్తి స్థాయిలు ఉత్తేజితమవుతాయి. మీరు తక్షణ శక్తిని పొందుతారు. నడక ఇన్సులిన్ నిరోధకతను సరిచేస్తుంది: మధుమేహ వ్యాధిగ్రస్తులకు, కాళ్ళ కండరాల కదలిక ఇన్సులిన్ స్రావాన్ని, దాని వ్యయాన్ని నియంత్రిస్తుంది. మీరు రోజంతా ఒకే చోట కూర్చున్నప్పుడు, మీ రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. మీ బరువు కూడా పెరుగుతుంది. ఇటీవల, వైద్యులు అటువంటి సమస్యలను కొంతవరకు నియంత్రించడానికి తిన్న తర్వాత పది నిమిషాలు నడవాలని మీకు సలహా ఇస్తున్నారు. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడానికి సహాయపడుతుంది. ఇది ఇన్సులిన్ సున్నితత్వాన్ని పెంచుతుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు మాత్రమే కాకుండా ప్రీడయాబెటిక్స్‌కు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. మీ బొడ్డు కుంగిపోకుండా ఉండటానికి ఐదు నిమిషాల నడక: ముఖ్యంగా పొత్తి కడుపులో ఊబకాయం, మద్యం సేవించేవారిలో, కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారిలో, రోజంతా ఒకే చోట పని చేసేవారిలో ఎక్కువగా కనిపిస్తుంది. దీనికి ప్రధాన కారణం జీవక్రియ చాలా నెమ్మదిగా ఉంటుంది మీరు జీవక్రియను ప్రేరేపించాలనుకుంటే, కేలరీలను బర్న్ చేయాలనుకుంటే, శారీరక శ్రమ చాలా ముఖ్యం. మీరు ఉదయం, సాయంత్రం ఎంత నడిచినా, ప్రతి గంట తర్వాత లేదా భోజనం తర్వాత ఒక చిన్న నడక తీసుకోవడం వల్ల మీ శరీరంలో పెద్ద తేడా ఉంటుంది. మీరు తిన్న తర్వాత మీ సీటులో కూర్చుంటే, అది బొడ్డు నొప్పికి కారణమవుతుంది. మీరు దానిని నివారించాలనుకుంటే, మీరు అప్పుడప్పుడు లేచి ఐదు నిమిషాలు చిన్న నడకకు వెళ్ళవచ్చు.

## పాలు తాగినప్పుడు ఇలాంటి ఆహారాలు తినకూడదు



పాలు పోషకమైనవి, కానీ కొన్ని ఆహారాలతో కలిపి తీసుకోవడం జీర్ణక్రియను దెబ్బతీసి ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. పుల్లని పండ్లు, చేపలు, ఉప్పు, ఊరగాయలు, ఉల్లిపాయలు వంటివి పాలతో కలిపి తీసుకోకూడదు. ఈ కలయికలు కడుపు ఉబ్బరం, అజీర్ణం, చర్మ సమస్యలు వంటి ప్రతికూల ప్రభావాలను కలిగిస్తాయి. సరైన ఆహార కలయికలతో ఆరోగ్యాన్ని కాపాడుకుందాం. పాలు మన రోజువారీ ఆహారంలో అత్యంత పోషకమైన భాగాలలో ఒకటిగా చెబుతారు. పాలు శరీరానికి కావాల్సిన బలాన్ని అందిస్తాయి. శరీర పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుతుంది. పాలు కాల్షియం, ప్రోటీన్, విటమిన్ డి పుష్కలంగా కలిగి ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేయడానికి, రోగనిరోధక శక్తిని మెరుగుపరచడానికి సహాయపడతాయి. కానీ పాలను కొన్ని రకాల ఆహారాలతో కలిపి అస్సలు తీసుకోకూడదు. చాలా మందికి పాలు అన్ని రకాల ఆహారాలతో తీసుకోకూడదని తెలియదు. అలాంటప్పుడు పాలను కొన్ని రకాల ఆహారాలతో కలిపి తీసుకోవటం వల్ల లాభాలకంటే నష్టాలే ఎక్కువగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. దీంతో జీర్ణక్రియకు ఆటంకం కలిగిస్తుంది. పాలతో కలిపి ఎప్పుడూ తినకూడని ఆహారాలు కొన్ని ఉన్నాయి. ఈ కాంబినేషన్ శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. పాలు నారింజ, నిమ్మ, జామ, ఇతర పుల్లని పండ్లు పాలతో కలిపి ఎప్పుడూ తీసుకోకూడదు. ఈ కాంబినేషన్ తీసుకుంటే అవి కడుపులో పాలు గడ్డకట్టేలా చేస్తాయి. దీని వలన అజీర్ణం, కడుపు ఉబ్బరం, అసౌకర్యం వంటి సమస్యలను కలిగిస్తుంది. ఆయుర్వేదం ప్రకారం పాలు, చేపలను కలిపి తీసుకోవడం వల్ల జీర్ణక్రియకు ఆటంకం కలుగుతుంది. చర్మంపై మచ్చలు, అలర్జీలు లేదా దద్దుర్లు వచ్చే అవకాశం ఉంది. పాలు, ఉప్పు కలిగిన ఆహారాల కలయిక జీర్ణక్రియకు ఆటంకం కలిగిస్తుంది. శరీర జీవక్రియ పక్రియను బలహీనపరుస్తుంది. ఇది భారంగా, అసౌకర్యంగా ఉంటుంది. పాలతో ఊరగాయ తినడం వల్ల ఎసిడిటీ, గ్యాస్ సమస్యలు వస్తాయి. ఎందుకంటే పులియబెట్టడం, మసాలా దినుసులు పాలు చల్లదనాన్ని దెబ్బతీస్తాయి. పాలతో ఉల్లిపాయలను తీసుకోవడం హానికరం అని చెబుతారు. ఎందుకంటే ఇది శరీరంలో వేడిని, విషాలను పెంచుతుంది. ఇది జీర్ణవ్యవస్థలో అసమతుల్యతకు దారితీస్తుంది. పాలు, ముల్లంగిని కలిపి తీసుకోవడం వల్ల చర్మ అలర్జీలు, దురద లేదా పుండ్లు వచ్చే అవకాశం ఉంది. ఎందుకంటే వాటి వ్యతిరేక లక్షణాలు శరీర సమతుల్యతను దెబ్బతీస్తాయి.

## మైక్రోవేవ్ ఓవెన్‌లో ఫుడ్ వేడి చేస్తున్నారా?



మైక్రోవేవ్ ఓవెన్ ఇప్పుడు ప్రతి ఇంటా ఉండే అనివార్య గాడ్జెట్ అయిపోయింది. 23 నిమిషాల్లో ఆహారం వేడెక్కించేయడం, రీహీట్ చేయడం చాలా సులువు. కానీ అన్నీ ఆహార పదార్థాలూ మైక్రోవేవ్ ఫ్రెండ్లీ కావు. మైక్రోవేవ్ ఓవెన్ ఇప్పుడు ప్రతి ఇంటా ఉండే అనివార్య గాడ్జెట్ అయిపోయింది. 23 నిమిషాల్లో ఆహారం వేడెక్కించేయడం, రీహీట్ చేయడం చాలా సులువు. కానీ అన్నీ ఆహార పదార్థాలూ మైక్రోవేవ్ ఫ్రెండ్లీ కావు. కొన్ని ఆహారాలు వేడి చేస్తే పోషకాలు నాశనం అవుతాయి, కొన్ని విషపూరితం అవుతాయి, మరికొన్ని పేలి మైక్రోవేవ్‌నే డ్యామేజ్ చేస్తాయి. మైక్రోవేవ్ ఓవెన్ టైమ్ సేవ్ చేస్తుంది కానీ, కొన్ని రకాల ఆహారాన్ని విషపూరితం చేసి ఆరోగ్యాన్ని పాడుచేస్తుంది. ఎట్టిపరిస్థితుల్లో మైక్రోవేవ్? పచ్చి గుడ్లు (షెల్‌తో) ఓవెన్?లో పెట్టకూడదు. వేడికి వీటిలో ఒత్తిడి పేరుకుపోయి పేలిపోతాయి, డోర్ తెరిచినప్పుడు ముఖానికి తగులుతుంది. పెంకు తీసిన ఉడకబెట్టిన గుడ్లు కూడా కొన్నిసార్లు పేలుతాయి, ముందు చిన్నగా కోసి వేడి చేయండి. తల్లి పాలను మైక్రోవేవ్‌లో పెట్టకూడదు. వీటిలోని విలువైన యాంటీబాడీలు, విటమిన్స్ నాశనం అవుతాయి. గోరువెచ్చని నీళ్లలో బాటిల్ పెట్టి వేడి చేయాలి. అల్యూమినియం ఫాయిల్, ఏదైనా మెటల్ పాత్రలను మైక్రోవేవ్‌లో పెడితే స్పార్క్స్ వచ్చి అగ్ని ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. బిపిఎ ఉన్న ప్లాస్టిక్ కంటైనర్లు వేడితో హానికర కెమికల్స్ ఆహారంలోకి కలుస్తాయి. బంగారు,వెండి డిజైన్ ఉన్న చైనా ప్లేట్లలో మెటల్ పూత వల్ల స్పార్కస్ వస్తాయి, అగ్ని ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది. ఎర్ర మిర్చి, మిరియాల పొడి (ఎక్కువ మొత్తంలో) పెడితే ఆవిరై కళ్లు, ముక్కు మండుతాయి. ద్రాక్ష, బ్లూబెర్రీస్ లాంటి చిన్న పండ్లు పెట్టడం వల్ల ప్లాస్మా ఏర్పడి ఫైర్ బాల్స్ వచ్చే ఛాన్స్ ఉంది. బ్రొకోలి వేడి చేయడం వల్ల యాంటీఆక్సిడెంట్స్ నాశనం అవుతాయి. ఉడికించి తినడం మంచిది.కరివేపాకు, జీలకర్ర పోపు ఉన్న కూరలు పెడితే నూనె చిటపటలాడి ఓవెన్ గోడలు మురికిగా అవుతాయి. పెద్ద ముక్కలుగా కోసిన ఫ్రోజెన్ మాంసం పెట్టడం వల్ల బయట వేడిగా, లోపల గడ్డకట్టి బ్యాక్టీరియా పెరుగుతుంది. స్టైరోఫోమ్ కప్పులు, ప్లేట్లు పెడితే లోపలి రసాయన పొర కరిగి క్యాన్సర్ కారక కెమికల్స్ ఆహారంలో కలుస్తాయి.

## సర్వరోగ నివారిణి డ్రాగన్ ఫ్రూట్!

డ్రాగన్ ఫ్రూట్.. ఇది విభిన్నమైన పండు. ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం పుష్కలంగా ఉన్నాయి. ఇకపోతే, డ్రాగన్ ఫ్రూట్ దయాబెటిస్ రోగులకు కూడా మంచిదని నిపుణులు చెబుతున్నారు. డ్రాగన్ ఫ్రూట్‌కు గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల, రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్.. ఇది విభిన్నమైన పండు. ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం పుష్కలంగా ఉన్నాయి. శరీరానికి అవసరమైన పోషకాలు, ఖనిజాలు సమృద్ధిగా నిండి ఉంటాయి. రోజుకో పండు తినటం వల్ల రోజంతా శక్తివంతంగా, ఉత్సాహంగా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. డ్రాగన్ ఫ్రూట్ లో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నీరు డైటరీ ఫైబర్ అధికంగా వున్న డ్రాగన్ ఫ్రూట్ మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఐరన్ పుష్కలంగా ఉండి రక్తహీనతను తగ్గిస్తుంది. విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. డ్రాగన్ ఫ్రూట్ తినడం ఆరోగ్యానికి మంచిది. ఇందులో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఉండటం వల్ల గుండె ఆరోగ్యానికి మంచిది. డ్రాగన్ ఫ్రూట్ రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. డ్రాగన్ ఫ్రూట్‌లోని భాస్వరం, మెగ్నీషియం దృఢమైన ఎముకలు, దంతాల నిర్మాణానికి సహాయపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ ఎక్కువగా వుంటుంది. కనుక ఇది బరువు తగ్గడానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల ఉచిత ఆర్గానిక్ ఫైబర్ లభిస్తుంది. ఇది బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ఇకపోతే, డ్రాగన్ ఫ్రూట్ దయాబెటిస్ రోగులకు కూడా మంచిదని నిపుణులు చెబుతున్నారు. డ్రాగన్ ఫ్రూట్‌కు గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల, రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల డయాబెటిస్ రోగులకు మంచి ఎంపిక. డ్రాగన్ ఫ్రూట్‌లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. డ్రాగన్ ఫ్రూట్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. అలాగే డ్రాగన్ ఫ్రూట్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని సంరక్షిస్తాయి. పర్యావరణ కాలుష్యం వల్ల చర్మానికి జరిగే నష్టాన్ని నివారిస్తాయి.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# భారత్ చేరుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్

- ఘనంగా స్వాగతం పలికిన ప్రధాని మోడీ
- ఇరువురు నేతలు కలసి ప్రధాని నివాసానికి చేరిక
- నేడు పలు కీలక ఒప్పందాలపై సంతకాలు





న్యూఢిల్లీ,డిసెంబరు4(తెలంగాణ ముచ్చట్లు):

రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్‌కు చేరుకున్నారు. దిల్లీ సమీపంలోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో దిగిన ఆయనకు ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి ఇద్దరు నేతలు ఒకే కారులో ప్రధాని అధికారిక నివాసానికి ప్రయాణమయ్యారు. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత తొలిసారిగా రెండు రోజుల పాటు ఇండియా పర్యటనకు వచ్చారు. ప్రధాని నరేంద్రమోడీ ఆయనను స్వయంగా ఎయిర్‌పోర్ట్‌లో స్వాగతించారు. పుతిన్ 23వ ఇండియా`రష్యా శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. రెండు దేశాల మధ్య రక్షణ, వాణిజ్య రంగాలలో పలు కీలక ఒప్పందాలు జరిగే అవకాశం ఉంది. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభానికి కొన్ని నెలల ముందు 2021 డిసెంబరులో పుతిన్ చివరిసారి దిల్లీలో పర్యటించారు. ఆ తర్వాత ఆయన మన దేశానికి రావడం ఇదే తొలిసారి. రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై అమెరికా అదనపు సుంకాలు అమలు చేస్తున్న వేళ ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. పుతిన్ కు ప్రధాని మోదీ ప్రైవేటు విందు ఇవ్వనున్నట్లు సమాచారం. శుక్రవారం ఇరునేతలు ఇండియా`రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పలు రక్షణ, వాణిజ్య ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. భారత్‌తో సంబంధాలు, సహకారాన్ని మరింత పెంపొందించుకోవడానికి రష్యా ఎదురు చూస్తోందని పుతిన్ ఇప్పటికే తెలిపారు. ఇంధనం, పరిశ్రమలు, అంతరిక్షం తదితర రంగాల్లో అనేక ఉమ్మడి ప్రాజెక్టులు పూర్తి చేసుకోవడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భారత్ నుంచి దిగుమతులు మరింత పెంచుకునే అంశంపైనా చర్చలు జరపనున్నట్లు వెల్లడిరచారు. గురువారం వ్లాదిమిర్ పుతిన్ పాలం వైమానిక దళ స్టేషన్‌లో దిగగా ప్రధాని మోదీ ఆయనకు స్వాగతం పలికారు. శుక్రవారం ఉదయం 11.00: పుతిన్ రాష్ట్రపతిని కలిసేందుకు రాష్ట్రపతి భవన్‌కు వెళతారు. ఉదయం 11.30కు రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పిస్తారు.ఉదయం 11.50: నరేంద్ర మోదీతో సమావేశం.మధ్యాహ్నం 1.50: హైదరాబాద్ హౌస్‌లో సంయుక్త విలేకరుల సమావేశం ఉంటుంది. సాయంత్రం 7.00 గంటలు: పుతిన్ రాష్ట్రపతి భవన్‌కు వెళ్లి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశం అవుతారు.రాత్రి 9.00 గంటలకుఆయన తన పర్యటనను ముగించుకుని భారతదేశం నుండి బయలుదేరుతారు. పుతిన పర్యటన సందర్భంగా ఢల్లీలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



# హెల్త్ సెక్యూరిటీ బిల్లు లోక్‌సభలో ప్రవేశ పెట్టిన నిర్మలమ్మ

న్యూఢిల్లీడిసెంబరు4(తెలంగాణ ముచ్చట్లు):

లోక్‌సభలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ హెల్త్ సెక్యూరిటీ సెస్, నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లు 2025ను ప్రవేశపెట్టారు. రెండు ప్రయోజనాల రీత్యా కేంద్రం ఈ బిల్లును ప్రవేశపెట్టింది. ఒకటి ఆరోగ్య భద్రత, రెండు జాతీయ భద్రత ఈ రెండు అంశాలపై ఈ బిల్లును రూపొందించినట్లు సీతారామన్ తెలిపారు. ఆరోగ్యానికి హాని కలిగించే వస్తువులపైనే ఉదాహరణకు పాన్ మసాలా వంటి వస్తువులపై పన్ను విధించబడుతుందని ఈ బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా నిర్మలాసీతారామన్ స్పష్టం చేశారు. కాగా, ఈ బిల్లును ప్రతిపక్ష ఎంపీలు వ్యతిరేకించారు. ప్రభుత్వం ధూమపానం చేసేవారిపై పన్ను విధిస్తుంటే.. ఢల్లీగాలి మాత్రం మరింత విషపూరితంగా ఉందని సిపిఐ(ఎం) ఎంపీ శివదాసన్ ఎద్దేవా చేశారు. దీనిపై ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలే స్పందించారు. ఈ బిల్లుని తేవడం మంచిదే కానీ.. సెస్ రూపంలో పన్నులు ఎందుకు వసూలు చేస్తున్నారని ఆమె ప్రశ్నించారు. దీని ద్వారా పన్నుల ద్వారా ఆదాయం పెరుగుతుంది. కానీ ఈ ఆదాయం రాష్ట్రాలకు అందదు అని కేంద్రంపై ఆమె ఆరోపించారు. బిల్లు చర్చ సందర్భంగా బీడి మాత్రం 40 శాతం స్లాబ్‌లోకి వెళ్లలేదు. 28 శాతం స్లాబ్ లేనందున బీడి 18 శాతం శ్లాబ్ కిందకి వచ్చింది అని నిర్మలా సీతారామన్ అన్నారు.

# హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ భారీ భూ కుంభకోసం

(మొదటి పేజీ తరువాయి)




పరిశ్రమలు వద్దు అంటూ అపార్ట్‌మెంట్లు, విల్లాలు, కమర్షియల్ కాంప్లెక్సులు కట్టుకోమని పారిశ్రామిక భూములను ఇస్తున్నదని ధ్వజమెత్తారు. పారిశ్రామిక భూముల బదలాయింపుపై కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్‌ఎస్ నిజనిర్ధారణ బృందం జీడిమెట్ల ఇండస్ట్రియల్ పార్క్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా హమాలీలతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం చెబుతున్నట్లు అవి ప్రైవేటు వ్యక్తుల భూములు కావని, ప్రైవేట్ వ్యక్తులకు ప్రజలు, ప్రభుత్వం ఇచ్చిన భూములన్నారు. అందులో కేవలం పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పించాలన్న నిబంధనలతోనే ఆ భూములను ఇచ్చారని గుర్తుచేశారు. మార్కెట్‌లో గజం ధర లక్షన్నర రూపాయలు పలుకుతుంటే ప్రభుత్వం మాత్రం కేవలం రూ.4000కు ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్తున్నదని విమర్శించారు. హైదరాబాద్ నగరంలో ఇండ్లకు, పాఠశాలలు, దవాఖానలు, చివరికి స్మశానాలకు స్థలం లేదు.. కానీ ప్రైవేట్ వ్యక్తులకు 9300 ఎకరాల భూమిని ప్రభుత్వం అప్పనంగా ఇస్తామంటున్నదని మండిపడ్డారు. ఈ 9300 ఎకరాల భూములను తిరిగి వెనక్కి తీసుకొని అక్కడ కాంగ్రెస్ చెప్తున్న ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్కూళ్లు, హాస్పిటళ్లు కట్టాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో స్థలం లేదని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటిదాకా ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా కట్టలేదన్నారు. ఇక్కడ ఉన్న కంపెనీలు తరలి వెళ్తే హైదరాబాద్ నగరంలో వాటిపైన ఆధారపడిన లక్షల మంది ఉపాధి పోతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ కుంభకోణాన్ని ప్రజలకు వివరించేందుకే పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రైవేట్ వ్యక్తులకు ఇస్తున్న భూముల ధర నిర్ధారణ, దాని వెనుక ఉన్న అసలు నిజాలు నిర్ధారణ జరగాలన్న ఉద్దేశంతోనే ఈ పర్యటనలు చేస్తున్నామని వెల్లడిరచారు. ఈ అంశాన్ని బీఆర్‌ఎస్ ఇక్కడితో వదిలిపెట్టదని, కాంగ్రెస్ పార్టీ హిల్ట్ పాలసీ కుంభకోణంపై త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. నగరంలోని కాలనీల ప్రజలకు ఈ అంశాన్ని వివరిస్తామని తెలిపారు. రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని ముందుకు పోతామని చెప్పారు. అనుముల రేవంత్ రెడ్డి కాదని, అవినీతి అనకొండ అని విమర్శించారు. 9300 ఎకరాల ప్రభుత్వ భూమిపై కన్నేసి లక్షల కోట్ల రూపాయలు దోచుకొని ఢల్లీకి మూటలు పంపడానికి చేస్తున్న ఈ స్కామ్ ను బీఆర్‌ఎస్ అడ్డుకుంటుందని స్పష్టం చేశారు. హిల్ట్ పాలసీని వెనక్కి తీసుకొని లక్షల కోట్ల విలువచేసే ప్రజల భూమిని కాపాడే దాకా తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని చెప్పారు. అవసరమైతే న్యాయ పోరాటం చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఇంతటి భారీ కుంభకోణాన్ని, దోపిడీని చూసి తట్టుకోలేక తెలంగాణ పట్ల ప్రేమ ఉన్న తెలంగాణ బిడ్డ మాకు సమాచారం ఇచ్చారని వెల్లడిరచారు. ప్రభుత్వం చేస్తున్న దోపిడీపై తాము అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, సమాచారం లీక్ అయిందంటూ ప్రభుత్వం బాధపడుతున్నదని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే తమ ప్రభుత్వం చేస్తున్న దోపిడీపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జీడిమెట్ల ప్రాంతంలో గజానికి మార్కెట్ ధర లక్ష రూపాయలుగా ఉంది. కానీ ప్రభుత్వం మాత్రం కేవలం రూ.4000కే భూమిని పూర్తిగా ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడతామని చెబుతున్నదని విమర్శించారు. ఇది కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుంభకోణానికి ఇది నిదర్శనమన్నారు. భూముల దోపిడీ ఆర్నెళ్లుగా జరుగుతున్నదని, పాలసీ ఇప్పుడు బయటకు వచ్చిందని చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న భూదోపిడీని కార్మిక సంఘాలు అడ్డుకోవలన్నారు.




# బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో 18మంది మృతి

- వివరాలు వెల్లడిరచిన డీఐజీ కమలోచన్ కశ్యప్

రాయపూర్,డిసెంబరు4(తెలంగాణ ముచ్చట్లు):

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్`దంతెవాడ సరిహద్దు అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో 9 మంది మహిళలతోసహా మొత్తం 18 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు బస్తర్ ఐజీ సుందర్ రాజ్ తెలిపారు. బీజాపూర్‌లో డీఐజీ కమలోచన్ కశ్యప్, ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్‌తో కలిసి ఎన్‌కౌంటర్ వివరాలను గురువారం వెల్లడిరచారు. ఎన్‌కౌంటర్ నుంచి ప్రాణాలతో బయటపడిన మావోయిస్టులు త్వరగా లొంగిపోతే మంచిదని, లేకుంటే ప్రాణాలు పోగొట్టుకోవాల్సిన పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు. కాల్పుల్లో మృతి చెందిన వారిపై రూ.1.3 కోట్ల రివార్డు ఉందని చెప్పారు. మృతుల్లో మావోయిస్టు పీఎల్జీ రెండో బెటాలియన్ కమాండర్ వెల్ల మోడియంతో పాటు కంపెనీ నెంబర్ 2, 7లకు చెందిన కీలక మావోయిస్టులు.. రైను ఓఎం, సన్ను అవలం, నందా మీడియం, లాలు, రాజు పూణెం, రమేష్ కవాసి, లక్ష్మీ తాటి, బండి, మద్వి, సుకీ లేఖం, సోధ్ది కుంజం, చందు కుర్మం, మాసే, రీనా మార్కం, సోనీ మద్వి, సంగీత పద్దంగా గుర్తించామన్నారు. మరో ఇద్దరిని గుర్తించాల్సి ఉందని తెలిపారు. బస్తర్ పరిధిలో గత 19 నెలల్లో వివిధ ఎన్‌కౌంటర్లలో 469 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు ఐజీ వివరించారు. మావోయిస్టులు లొంగిపోకుంటే భద్రతా దళాలను ఎదురుకోవాల్సి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించారు.

# ఉదయ్‌పూర్‌లో రష్మిక విజయ్‌ల డెస్టినేషన్ వెడ్డింగ్

పెళ్లి ఎప్పుడో ఇప్పుడే చెప్పలేనన్న క్యూట్ రష్మిక



టాలీవుడ్ క్యూట్ కపుల్ విజయ్ దేవరకొండ `రష్మిక మందన్న వివాహంపై గత కొన్ని రోజులుగ వాడి వేడి చర్చ నడుస్తోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రాజస్థాన్‌లోని ఉదయపూర్ ప్యాలెస్‌లో వీరి పెళ్లి జరగనుందని ప్రచారం జోరుగా సాగుతోంది. ఇటీవలే రష్మిక అక్కడి ఏర్పాట్లను పర్యవేక్షించిందన్న సమాచారం బయటకు రావడంతో ఈ రూమర్స్ మరింత వేగం పుంజుకున్నాయి. అయితే ఇప్పటి వరకు ఈ వార్తలపై ఇద్దరు నటుల తరఫున ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ నేపథ్యంలో ఓ హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో రష్మిక తన వివాహ వార్తలపై మొదటిసారి స్పందించింది. రూమర్స్‌ను ఖండిరచలేనని, ప్రస్తుతం మాత్రం ఏ విషయాన్నీ ధ్రువీకరించలేనని చెప్పింది. తన పెళ్లి గురించి ఎప్పుడు మాట్లాడాలో, వివరాలు ఎప్పుడు షేర్ చేసుకోవాలో అనే విషయం తనకే తెలుసని, సరైన సమయానికి అందరితో పంచుకుంటానని రష్మిక స్పష్టం చేసింది. ఇప్పుడే ఏ వివరాలూ చెప్పలేనని రష్మిక చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విజయ్?రష్మికలు ఇప్పటి వరకు ఎంగేజ్మెంట్ ఫోటో కాని, అధికారిక అనౌన్స్‌మెంట్ చేయకపోవడంతో, ఇద్దరూ ప్రత్యేకంగా ఏదో ప్లాన్ చేస్తున్నారన్న చర్చ నడుస్తోంది. ఎప్పుడు అధికారిక సమాచారం వస్తుందోనని నెటిజన్స్ ఆసక్తిగా చూస్తున్నారు. గీత గోవిందంతో హిట్ కాంబినేషన్‌గా నిలిచిన విజయ్`రష్మిక, ఆ తర్వాత డియర్ కామ్రేడ్‌లో కూడా అదే కెమిస్ట్రీని కొనసాగించారు. ప్రస్తుతం రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో మరో సినిమాకు జోడీగా నటించనున్నట్టు వార్తలు వస్తున్నాయి., రీల్ లైఫ్ కపుల్‌గా ప్రారంభమైన వారి బంధం ఇప్పుడు రియల్ లైఫ్ వరకూ వెళ్తోందన్న ఊహాగానాలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. మరి దీనిపై ఎప్పుడు క్లారిటీ ఇస్తారనేది చూడాలి. ఇక రష్మిక కెరియర్ ఇప్పుడు ఫుల్ స్వింగ్‌లో ఉంది. తెలుగు, తమిళం, హిందీ భాషలలో సినిమాలు చేస్తూ సూపర్ హిట్స్ అందుకుంటుంది. నేషనల్ క్రష్ కాస్త ఇప్పుడు వరల్డ్ క్రష్‌గా మారుతుంది అంటూ ఆమె అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.

# ప్రముఖ నిర్మాత శరవణన్ మృతి

నివాళి అర్పించిన పలువురు ప్రముఖులు







ప్రముఖ కోలీవుడ్ నిర్మాత, ఏవీఎం నిర్మాణ సంస్థ అధినేత ఏవీఎం శరవణన్ (85) కన్నుమూశారు. చెన్నైలోని ఆయన నివాసంలో గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు. తమిళ్, తెలుగు, మలయాళం, హిందీ భాషల్లో శరవణన్ పలు హిట్ చిత్రాలను నిర్మించి గుర్తింపుతెచ్చుకున్నారు. ఏవీఎం బ్యానర్‌పై మొత్తం 300 సినిమాలకు పైగా నిర్మించారు. తెలుగులో 'సంసారం ఒక చదరంగం', 'ఆ ఒక్కటీ అడక్కు', 'మెరుపు కలలు', 'జెమిని', 'శివాజీ' వంటి సినిమాలను అందించారు. శరవణన్ మృతితో చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. ప్రముఖులు ఆయనకు నివాళులర్పిస్తున్నారు. ఏవీఎం నిర్మాణ సంస్థ అధినేత శరవణన్ భౌతిక కాయానికి నివాళులర్పిస్తూ నటుడు సూర్య భావోద్వేగానికి గురయ్యారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ కంటతడి పెట్టుకున్నారు. తమిళనాడు సీఎం స్టాలిన్, రజనీకాంత్, సూర్య తండ్రి శివకుమార్ తదితరులు నిర్మాత భౌతిక కాయానికి నివాళులర్పించారు. సూర్య నటించిన 'పెరళగన్' (సుందరాంగుడు), 'వీడొక్కడే' తదితర చిత్రాలు ఏవీఎం ప్రొడక్షన్స్‌లోనే తెరకెక్కాయి. శరవణన్ మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం ప్రకటించారు. శరవణన్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తాను చిన్న వయసులో.. శరవణన్‌ను కలిశానని, ఏవీఎం స్టూడియోస్‌లో ఎన్నో పాఠాలు నేర్చుకున్నానని విశాల్ గుర్తుచేసుకున్నారు.

Printed, Published and Owned by B.PRAMOD KUMAR, B258, Phase1, Vanasthalipuram, Hyderabad70. Printed at Garuda Printers, Plot No.91, Sri Ramnagar Colony, Kharmanghat, Hyderabad500035, Telangana. Published at H.No. B258, Phase1, Vanasthalipuram, Hyderabad500070, Telangana. Editor: N.Ramakrishna Reddy, email: citytimestd@gmail.com, RNI: APTEL/2001/5896